## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

# మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA


Telangana | సంపుటి: 1, సంచిక: 91 | volume: 1, Issue: 91 | గురువారం 30 అక్టోబర్ 2025 | పేజీలు : 8 | వెల : 3.00

## బీహార్ ఎన్నికల వాతావరణం వేడెక్కింది




బీహార్ ఎన్నికల ప్రచారం హాట్ హాట్ గా సాగుతోంది. విమర్శలు ప్రతివిమర్శలతో బీహార్ ఎన్నికల వాతావరణం వేడెక్కింది. లేటెస్ట్ గా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని మోదీపై చేసిన ఆరోపణలు సంచలనంగా మారాయి. ముజఫర్ పూర్ ర్యాలీలో మహాగట్ బంధన్ సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ తో పాటు పాల్గొన్న రాహుల్.. హాట్ కామెంట్స్ తో ప్రధాని మోదీపై విమర్శలకు దిగారు. ఎన్నికల కోసం ఎలాంటి డ్రామాలైన ప్రధాని మోదీ ఆడతారని అన్నారు రాహుల్. మోదీజీ మీరు ఈ డ్రామా ఆడండి అని అడగండి.. ఓట్ల కోసం ఆడతారు. మేము మీకు ఓట్లేస్తాం.. మీరు స్టేజ్ పై ఒకసరారి డ్యాన్స్ చేయండి అని అడగండి.. ఎలాంటి మొహమాటం లేకుండా చేసేస్తారు. బీహార్ లో అతి పెద్ద పండుగ అయిన ఛత్ పూజ సందర్భంగా ప్రజలంతా యమునా నదిలో స్నానం చేస్తుంటే.. ఆయన స్విమ్మింగ్ పూల్ లో స్నానం చేస్తారు. ఆయన నమునా నది పొల్యూషన్ ను మార్చలేరు.. ఆయనకు మీ ఓట్లు మాత్రమే కావాలి అంటూ విమర్శలకు దిగారు. రాహుల్ విమర్శలపై బీజేపీ స్పోక్స్ పర్సన్ ప్రదీప్ బండారీ స్పందించారు. రాహుల్ గాంధీ స్థానిక గూండా అంటూ విమర్శలకు దిగారు. ఒక వీధిరౌడి మాధిరిగా రాహుల్ మాటులు ఉన్నాయంటూ మండిపడ్డారు.

## 'కోట్లు కుమ్మరించారు ఢిల్లీలో వర్షం కురవలేదు'....




ఢిల్లీలో క్లౌడ్ సీడింగ్‌కు బ్రేక్ పడింది. కాలుష్య రాజధానిగా మారిన ఢిల్లీలో వాయు కాలుష్య భూతాన్ని తరిమికొట్టాలని రేఖా గుప్తా సారథ్యంలోని ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన క్లౌడ్ సీడింగ్ ఫెయిల్ అయ్యింది. మేఘాలను చల్లబరిచి వర్షింపజేసే రసాయనాలను చల్లే విమానాలను రంగంలోకి దింపింది. ఐఐటీ-కాన్పూర్ సహకారం, సమన్వయంతో నిన్న (అక్టోబర్ 28, మంగళవారం)రాజధానిలో మేఘావృత గగనతలంలో మేఘమథన క్రతువుకు శ్రీకారం చుట్టింది. మరికొన్ని రోజుల పాటు ఈ విమానాలు రసాయనాలను వెదజల్లే ప్రక్రియ కొనసాగుతుందని కూడా ప్రభుత్వం వెల్లడించింది. అయితే, మేఘాల్లో తగినంత తేమ లేకపోవడంతో వర్షం కురవలేదు. దీంతో ఈ ప్రక్రియను రాష్ట ప్రభుత్వం నిలిపివేసింది. ఢిల్లీలో కాలుష్య నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు సాగిస్తోంది. వర్షించని మేఘాల నుంచి చినుకులు కురిసేలా చేసే ఈ ప్రక్రియను సాధారణంగా క్లౌడ్-సీడింగ్ అంటారు. ఇందుకోసం ప్రభుత్వం సుమారు రూ. 3.21 కోట్లు కేటాయించింది. అయితే, ఇది వాయు కాలుష్యానికి తాత్కాలిక ఉపశమనంగా పనిచేస్తుందని, ఖరీదైన ఈ ప్రక్రియను శాశ్వత పరిష్కారంగా భావించకూడదని పలువురు పర్యావరణవేత్తలు అంటున్నారు. ఐఐటీ కాన్పూర్ డైరెక్టర్ మనీంద్ర అగర్వాల్ ఇవాళ(బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. క్లౌడ్ సీడింగ్ ప్రయోగం ద్వారా కృత్రిమ వర్షం రాలేదు కానీ భవిష్యత్తు ప్రయత్నాలకు ముఖ్యమైన సమాచారం లభించిందని తెలిపారు. కాగా, ఢిల్లీ స్థానిక ప్రాంతాలను కృత్రిమ వర్షాలతో తడిసి ముద్దచేసేందుకు ప్రత్యేక విమానాలు మంగళవారం(అక్టోబర్ 28) కాన్పూర్ నుంచి బయల్దేరాయి. ఢిల్లీలోని బురారీ, నార్త్ కరోల్ బాగ్, మయూర్ విహార్ వంటి ప్రాంతాల మీది మేఘాలపై ఈ విమానాలు సిల్వర్ అయోడైడ్, సోడియం క్లోరైడ్ మిశ్రమాలను చల్లాయి. దాదాపు 20 శాతం తేమ ఉన్న మేఘాలను కృత్రిమ వర్షాల కోసం ఎంపిక చేశారు. సెస్నా రకం విమానం ఒక్కోటి 2-2.5 కేజీల బరువైన రసాయన మిశ్రమాన్ని వేర్వేరు చోట్ల వెదజల్లింది. దాదాపు 8 ప్రాంతాల్లో క్లౌడ్-సీడింగ్‌ను చేపట్టారు.

## తెలంగాణలో దంచికొడుతున్న వర్షాలు




తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు దంచికొడుతున్నాయి. మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. బుధవారం కూడా ఇదే పరిస్థితి కొనసాగుతున్న క్రమంలో ఆరు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. రాష్ట్ర వ్యాప్తంగా 14 జిల్లాల్లో ఆకస్మిక వరదలు.. ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చే అవకాశం ఉందని హెచ్చరించింది. 16 జిల్లాలకు ఆరంజ్ అలర్ట్ జారీ చేయగా.. రాబోయే 24 గంటలు అంటే.. అక్టోబర్ 30వ తేదీ వరకు జాగ్రత్తగా ఉండాలని జనాన్ని అప్రమత్తం చేసింది వెదర్ డిపార్ట్ మెంట్. సిద్దిపేట, హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్, జనగాం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న క్రమంలో రెడ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. భారీ వర్షాల పట్ల జనం అప్రమత్తంగా ఉండాలని.. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించింది వాతావరణ శాఖ. ఆదిలాబాద్, నిర్మల్, జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, సూర్యాపేట జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న క్రమంలో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్:కొమరం భీం ఆసిఫాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, రంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న క్రమంలో ఎల్లో అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ.


## తుఫానుపై సీఎం రేవంత్ రెడ్డి అప్రమత్తం

### ధాన్యం రక్షణకు ప్రత్యేక చర్యలు, రెస్క్యూ సిబ్బంది సిద్ధం



తు ఫాను ప్రభావం, సీఎం ఆదేశాలు రాష్ట్రంలో 'మొంథా' తుఫాను ప్రభావం చూపిస్తున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే అప్రమత్తమై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. తుఫాను వలన ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఇది వరి కోతల సమయం కావడం వల్ల, పొలాల్లో మరియు ఆరబోసిన ధాన్యానికి భారీ వర్షాల నుండి నష్టం వాటిల్లకుండా తగిన రక్షణ ఏర్పాట్లు చేయాలని, అవసరమైతే ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనూ భద్రతా చర్యలు పర్యవేక్షించాలని సూచించారు. జలవనరుల పర్యవేక్షణ వర్షాల కారణంగా చెరువులు, రిజర్వాయర్లలో నీటి మట్టాలు పెరిగే అవకాశం ఉన్నందున, జలవనరుల శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశించారు. ఆయా నీటి మట్టాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, గరిష్ట స్థాయి దాటకుండా తగిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరద ప్రవాహాలను అంచనా వేసి, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాకపోకలపై నిషేధం ప్రమాదాలను నివారించడానికి, రోడ్లపై భారీగా నీరు నిలిచిన ప్రాంతాల్లో మరియు లోలెవల్ బ్రిడ్జిలపై నుండి వాహనాలు, ప్రజల రాకపోకలను తాత్కాలికంగా నిషేధించాలని రేవంత్ రెడ్డి రవాణా, పోలీసు శాఖలను ఆదేశించారు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దని ప్రజలకు హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు. రహదారులు దెబ్బతింటే వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టడానికి యంత్రాంగాన్ని సిద్ధం చేయాలని తెలిపారు. రెస్క్యూ టీమ్‌ల సన్నద్ధత తుఫాను కారణంగా ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే తక్షణమే స్పందించేందుకు వీలుగా హైడ్రా, అగ్నిమాపక, ఇతర రెస్క్యూ సిబ్బంది పూర్తి సన్నద్ధతతో అందుబాటులో ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం నిరంతరం పరిస్థితిని పర్యవేక్షించాలని, ఎక్కడా నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. ప్రజలకు సహాయక చర్యలు అందించడానికి ప్రతి జిల్లాలోనూ కంట్రోల్ రూమ్‌లను సమర్థవంతంగా నిర్వహించాలని సీఎం సూచించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కే సపోర్ట్




జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో రేవంత్ రెడ్డిని వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా తమ సపోర్ట్ కాంగ్రెస్?కే ఉంటుందని వెల్ల డించారు. అమీర్‌పేట్ మైత్రీ వనంలో మాజీ సీఎం ఎన్టీ రామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌కు విజ్ఞప్తిచేశారు. నామినేటెడ్ పదవుల్లో తమ సామాజికవర్గానికి తగిన ప్రాధా న్యత కల్పించాలని కోరారు. కమ్మ సంఘాలనాయకుల విజ్ఞప్తులపై సీఎం రేవంత్‌రెడ్డి సానుకూ లంగా స్పందించారు. వారి వెంట మంత్రులు తుమ్మ ల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేశ్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు ఉ న్నారు.

## లొంగిపోయిన వారికి రక్షణ

## డీజీపీ శివధర్‌రెడ్డి



హైదరాబాద్ : పోలీసుల ఎదుట లొంగిపోతున్న మావోయిస్టులను కాపాడుకుంటామని డీజీపీ శివధర్‌రెడ్డి హామీ ఇచ్చారు. లొంగిపోయిన వారిని ఎలా కాపాడుకోవాలో తమకు తెలుసు అని పేర్కొన్నారు. మావోయిస్టులు ఎవరికి వారు ఇష్టంతోనే బయటకు వస్తున్నారని.. అలాంటి వారి మీద మావోయిస్టులు యాక్షన్ తీసుకుంటామనడం కరెక్ట్ కాదని చెప్పారు. సిద్ధాంతపరంగా వారు ఎంత పడిపోయారో దీనిని బట్టి తెలుస్తున్నదని విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా డీజీపీ చెప్పారు. 45 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాద్‌రావు అలియాస్ చంద్రన్న, రాష్ట్ర కమిటీ సభ్యుడు (ఎస్‌సీఎం) బండి ప్రకాశ్ అలియాస్ ప్రభాత్ జనజీవన స్రవంతిలో కలిశారు. ఈ మేరకు వారిద్దరూ డీజీపీ శివధర్‌రెడ్డి సమక్షంలో మంగళవారం లొంగిపోయారు. ఈ సందర్భంగా డీజీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇంటెలిజెన్స్ చీఫ్ విజయ్ కుమార్, శాంతిభద్రతల అడిషనల్ డీజీ మహేశ్ భగవత్, ఎస్‌ఐబీ చీఫ్, ఐజీ సుమతితో కలిసి డీజీపీ ఆ వివరాలు వెల్లడించారు. లొంగిపోయిన మావోయిస్టుల పేరిట ప్రకటించిన రివార్డు మొత్తం నుంచి చంద్రన్నకు రూ. 25 లక్షలు, బండి ప్రకాశ్‌కు రూ. 20 లక్షల చొప్పున డీడీలను అందించారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మావోయిస్టు కీలక నేతలు, నాలుగు దశాబ్దాలకు పైగా అండర్‌గ్రౌండ్‌లో పనిచేసిన ఇద్దరూ జనజీవన స్రవంతిలో కలిశారని చెప్పారు. ఈ ఏడాదిలో 427 మంది మావోయిస్టు అండర్ గ్రౌండ్ కేడర్లు సాయుధ పోరాటాన్ని వదిలి జనజీవన స్రవంతిలోకి వచ్చాయన్నారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై ప్రవీణ్ కుమార్



**కోదాడ అక్టోబర్ 29(మన వార్త ప్రతినిధి)** మెంథా తుఫాన్ ప్రభావం వల్ల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మునగాల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ప్రవీణ్ కుమార్ మండల ప్రజలకు సూచించారు. బుధవారం ఆయన ఒక పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ...ప్రజలు అత్యవసర పనులు ఉంటేనే బయటకు రావాలని చెప్పారు. రైతులు, ప్రజలు విద్యుత్ స్తంభాలకు, విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలని సూచించారు. వాహనదారులు రోడ్డుమీద అత్యంత వేగంగా ప్రయాణించవద్దన్నారు. గ్రామాల్లో కల్వర్టుల పరిసర ప్రాంతాల్లో ఉండవద్దని కొందరు యువకులు చెరువులు వాగుల్లో ఈతకు, చేపలు పట్టేందుకు వెళ్లవద్దని సూచించారు. ముఖ్యంగా గొర్రెల కాపర్లు చాలా జాగ్రత్తగా ఉండి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెట్ల కింద ఉండరాదని, రైతులు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లేటప్పుడు కరెంటు మోటార్లతో జాగ్రత్తగా ఉండాలన్నారు. అత్యవసర సమయంలో సహాయం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడు సిద్ధంగా ఉందని గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ సిబ్బంది అందుబాటులో ఉంటారని ప్రజలకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్100 ద్వారా పోలీసులకు సంప్రదించాలని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ మండల ప్రజలకు సూచించారు. మూడు రోజులపాటు వర్షాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చిన్నపిల్లలను చెరువుల వద్దకు పంపవద్దని, గ్రామాల్లో ఇండ్ల వద్ద కరెంటు వైర్లకు తాకవద్దని గుర్తు చేశారు.

## మునగాల మండల వ్యాప్తంగా భారీ వర్షం

**కోదాడ అక్టోబర్ 29(మన వార్త ప్రతినిధి)**మొంథా తుఫాను ప్రభావంతో మునగాల మండల వ్యాప్తంగా బుధవారం తెల్లవారుజాము నుంచి భారీ వర్షం కురుస్తుంది. దీంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల ఇబ్బందులను



దృష్టిలో ఉంచుకొని అధికారులు పాఠశాలలకు సెలవా ప్రకటించారు. ఈ వానలు ఎన్ని రోజులు ఉంటాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే చేతికొచ్చిన పంట నష్టపోతామని, మొంథా తుఫాను వల్ల తీవ్రంగా నష్టం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మునగాల మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల అధికారులు సూచించారు. భారీ వర్షాలు కురుస్తుందున విద్యుత్ స్తంభాలు,వైర్లకు తాకకుండా తగు జాగ్రత్తలు ప్రజలు తీసుకోవాలని,భారీ వర్షాల వల్ల ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు, చెరువులు నదుల వద్ద వరద ప్రవాహం అధికంగా ఉందని, వాటి వద్దకి ఎవరు వెళ్ళవద్దని అధికారులు సూచించారు. వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించాలని, వర్షానికి గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని, కావున వాహనదారులు జాగ్రత్తగా,నెమ్మదిగా చూసుకొని ప్రయాణించాలని అధికారులు మండల ప్రజలకు సూచించారు.

## మొంథా తుపాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కోదాడ అక్టోబర్ 29(మన వార్త ప్రతినిధి)**మొంథా తుపాను కారణంగా రాబోయే 48 గంటలు భారీ ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున,కోదాడ పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోదాడ పట్టణ సీఐ శివ శంకర్ తెలిపారు. తుఫాను ప్రభావం తీవ్రంగా ఉందని,చెట్లకింద, కరెంటు స్తంభాల కింద ఉండకూడదన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. శిథిలమైన భవనాల్లో ఉండకూడదన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకి వెళ్ళొద్దని పట్టణ ప్రజలకు సీఐ సూచించారు.

## తుపాను ప్రభావంతో రైతులు నష్టపోకుండా చూడాలి

**-కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలి...**


**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...**

**చేగుంట అక్టోబర్ 29( మన వార్త ప్రతినిధి)**మొంథా తుఫాను నేపథ్యంలో క్షేత్ర స్థాయి లో అధికారులు



అప్రమత్తం గా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. బుధవారం చేగుంట మండలంలోని కర్నాల్ పల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన వరి ధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. తుపాను ప్రభావం గురించి రైతులకు తెలియజేస్తూ, అప్రమత్తం చేయాలని కలెక్టర్ సూచించారు. రానున్న మూడు రోజుల పాటు అవసరమైతే వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని, వెంటవెంటనే ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రలోద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివప్రసాద్, ఏపీఎం దుర్గాప్రసాద్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు తడిసి ముద్దయిన ధాన్యం...



**చిన్న శంకరంపేట అక్టోబర్ 29( మన వార్త ప్రతినిధి)**చిన్న శంకరంపేట మండలంలో కురుస్తున్న అకాల వర్షాలకు దాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది కొనుగోలు కేంద్రాల వద్ద కు తీసుకువచ్చిన ధాన్యం తోపాటు రైతులు రోడ్లపై అరబిట్టిన దాన్యం సైతం పూర్తిగా తడిసిపోయింది మోంథ తుఫాను రైతులకు శాపంగా మారింది, చేతికొచ్చిన పంట విక్రయించుకునే సమయంలో ఒక్కసారిగా తుఫాను రావడంతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన తూకాలు చేయకపోవడంతో రైతులు టార్పాలిన్లను అద్దెకు తీసుకువచ్చి కాపాడుకుంటున్నారు, రోడ్లపై ఆరబోసిన ధాన్యానికి టాపర్లు కప్పకపోవడంతో పూర్తిగా తడిసి ముద్దయింది, పంట కోతకొచ్చి కోసే సమయంలో వర్షం రావడంతో రైతులు పంట కోయలేకపోతున్నారు, తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని వారు వేడుకుంటున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ అకాల వర్షం తడిసానికి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని సంచికి కిలో ధాన్యం తరుగుచేసి కొనుగోలు చేసి రైతుల నాదుకోవాలని కోరుకుంటున్నారు.

## మొంథా తుఫాన్ కు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి



**కోదాడ అక్టోబర్ 29(మన వార్త ప్రతినిధి)** గత రెండు రోజులుగా మొంథా తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మునగాల మండలం నేలమర్రి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పంటలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన పత్తి, వరి పంటలను ప్రభుత్వ ఉన్నతాధికారులు పంటలను పరిశీలన చేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు రైతులు ఇప్పటికే పత్తి పంటకు వరి పంటకు ఎకరానికి వేల రూపాయలు పెట్టుబడి పెట్టి కోతకాయ దశలో ఉండగా తుఫాన్ తీవ్రత రూపం దాల్చడంతో తీవ్రమైన పంట నష్టాన్ని చవి చూడవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇట్టి విషయంపై ప్రభుత్వ ఉన్నతాధికారులు చోరవ తీసుకుని రైతులను ఆదుకోవాలని పంటల నష్టపోయిన నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి అందించాలని రైతులపై అప్పుల భారం పడకుండా చూడాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మామిడి గోపయ్య,జడిగల సైదులు, సంజీవ్ తదితరులు పాలుగోన్నారు.


## కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించాలి....




**-జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి మాధవి....**

**రామాయంపేట అక్టోబర్ 29(మన వార్త ప్రతినిధి)** రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 100% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని మెదక్ జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి మాధవి ఆదేశించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ను పరిశీలించారు. అనంతరం తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడి సగతి సబ్జెక్టుపై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కళాశాల అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతి సబ్జెక్టులో విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ఇట్టి విషయంలో ఎవరు నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఏ సబ్జెక్టులో ఉత్తీర్ణత శాతం తక్కువ ఉంటే అట్టి లెక్చరర్ పై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులను మూడు కేటగిరీలుగా విభజించి వారికి విద్యా బోధన చేయాలని సూచించా.రు ప్రతి సబ్జెక్టుపై విద్యార్థి పట్టు సాధించే విధంగా వారికి విద్యా బోధన అందించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హిమజ్యోతి అధ్యాపకులు ఉన్నారు.

## అధికార పార్టీని వీడి ప్రతిపక్షంలో చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు



**చేవెళ్ల అక్టోబర్ 29 ( మన వార్త ప్రతినిధి)** చేవెళ్ల మండల్ రావులల్లి గ్రామంలో కాంగ్రెస్ నుంచి బిఆర్ ఎస్ లోకి చేరికలు, బిఆర్ఎస్ నాయకులు మాజీ డీసీఎంఎస్ చైర్మన్ పి కృష్ణా రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పి. ప్రభాకర్ ల ఆధ్వర్యంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రరెడ్డి సమక్షంలో రావులపల్లి నుంచి ముడిమ్యాల పిఎసిఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కటికే నర్సింగ్ రావు, కె. మధు, లక్ష్మన్ కుమార్, బూర్ల మల్లేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీ ని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వంగ శ్రీధర్ రెడ్డి, సినియర్ నాయకులు గోనె కరుణాకర్ రెడ్డి, శేరి రాజు, పిఎసిఎస్ డైరెక్టర్ మాధవరెడ్డి, ముడిమ్యాల మాజీ సర్పంచ్ శేరి స్వర్ణలత దర్శన్, మాజీ ఉప సర్పంచులు శేరి శ్రీనివాస్, గోనే మాధవ్ రెడ్డి, నాయకులు బి. శ్రీనివాస్, మధుసూదన్ గౌడ్, కె. రాము, బి. శివ కుమార్ తదితరులు ఉన్నారు.

## నోటికాడికొచ్చిన పంట నీటిపాలు కావొద్దనీ..!



**మల్యాల, అక్టోబర్ 29 (మన వార్త ప్రతినిధి)**నోటికాడికి వచ్చిన పంటను నీటిపాలు కాకుండా కాపాడుకోవడానికి ఓ రైతు అష్టకష్టాలు పడుతున్నాడు. నాలుగు నెలలుగా కష్టపడి పండించిన పంట విక్రయించడానికి సిద్ధంగా ఉన్న సమయంలో వర్షాలు కురుస్తుండడంతో అన్నదాత అరిగోస పడుతున్నాడు. కాగా, తుఫాన్ నేపథ్యంలో మల్యాల మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి వ్యవసాయ మార్కెట్లో ఆరబోసిన ధాన్యం తడుస్తుండడంతో పాలిథిన్ కవర్ కప్పుతూ ఓ రైతు నానా తంటాలు పడ్డాడు.


## ఎన్నిసార్లు చెప్పినా ఎమ్మెల్యే పట్టించుకోలేదు



**-సొంత నిధులతో రోడ్డు మరమత్తులు చేయించిన యువ నాయకులు...**

**జహీరాబాద్, అక్టోబర్ 29 (మన వార్త):** గ్రామ ప్రజల సమస్యను పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యేకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని ఆరోపిస్తూ, గుంతలు పడ్డ రోడ్డును మరమత్తులు చేయించిన గ్రామ యువ నాయకులను ఆ గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం భూచనెల్లి గ్రామ పంచాయితీ రోడ్డు పూర్తిగా ధ్వంసమై గుంతలమయం కావడంతో గ్రామ ప్రజలతో పాటు, ఆ గ్రామం మీదుగా వెళ్ళే ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత పది సంవత్సరాలుగా రోడ్డు మరమత్తులు చేయించాలని ఎమ్మెల్యేకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోలేదని ఆ రోడ్డున వెళ్ళే వాహనదారులు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పరిష్కారానికి గ్రామ యువ నాయకులు బి దశరథ్, లాజర్ లు తమ సొంత నిధులతో కంకరను, జేసిబి ని తెప్పించి గుంతలను మూయించి రోడ్డు మరమత్తులు చేయించారు. రోడ్డు మరమత్తులు చేయించిన యువ నాయకుల సేవా కార్యక్రమానికి స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు. ఇట్టి కార్యక్రమానికి ఖలీల్, చిన్న, శాంతు, రియాజ్, రౌఫ్, మహేష్, దినేష్, అజీమ్, మొయిజ్ తదితరులు సహకరించారు.

## కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు అందచేసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి...



**చేవెళ్ల అక్టోబర్ 29 ( మన వార్త ప్రతినిధి)**ఈరోజు శంకర్ పల్లి మరియు చేవెళ్ల ఎంపీడీవో కార్యాలయంలో శంకరపల్లి మరియు చేవెళ్ల మండలాలకి సంబంధించిన కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపినిచేసిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండలానికి సంబంధించిన ఎమ్మార్వో ఎంపీడీవో మాజీ జెడ్పిటిసి గోపాల్ రెడ్డి, నాయకులు వెంకటరెడ్డి, కృష్ణారెడ్డ, బలవంత్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, చంద్రమోహన్, వీరేందర్ రెడ్డి, దేవర వెంకటరెడ్డి ప్రతాప్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మధుసూదన్ గుప్తా,పాండు,ప్రభాకర్ పార్టీ నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కార్తీకమాస భక్తి జ్యోతులతో ప్రకాశిస్తున్న శివాలయం

**భద్రాచలం టౌన్, అక్టోబర్ 29. ( మన వార్త ప్రతినిధి).**కార్తీకమాస వేడుకలతో కళకళలాడుతున్న శివాలయందేవస్థానానికి అనుబంధంగా ఉన్న శివాలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకుని భక్తులను ఆకట్టుకునేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆలయ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం



కార్తీకమాసంలో ప్రతీ వారమూ వైభవమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగనున్నాయి. ప్రత్యేక కార్యక్రమాల వివరాలు: నవంబర్ 3న రెండో సోమవారం చందనాలంకరణ, నవంబర్ 5న కార్తీక పూర్ణిమనాడు రుద్రాభిషేకం, నవంబర్ 9న మూడవ ఆదివారం శ్రీస్వామివారి కళ్యాణం, నవంబర్ 10న మూడవ సోమవారం విశేష పుష్పాలంకరణ, నవంబర్ 17న నాలుగో సోమవారం మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన, కుంకుమార్చన మహోత్సవం. అలాగే ప్రతి సాయంత్రం సామూహిక దీపోత్సవం, ఆకాశదీపం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. కార్తీక సోమవారం రోజుల్లో మరియు పూర్ణిమనాడు పవిత్ర గోదావరి నది వద్ద హారతులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుంచి 6.30 వరకు కార్తీకమాస పురాణ ప్రవచనం, అనంతరం శ్రీ లలితా సహస్రనామ పారాయణం, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తి వాతావరణాన్ని అలరింపజేస్తున్నాయి. మహిళా భక్తుల కోసం ఆలయ కమిటీ ఉచితంగా తమలపాకులు, అరటిపండ్లు, పచ్చి వక్కలు, పచ్చి శనగలు (50 గ్రాములు), తాంబూలం, పసుపు, కుంకుమతో ప్రత్యేక కిట్టులు అందజేస్తోంది. స్వామివారి కళ్యాణోత్సవం మరియు ఇతర పర్వదినాలలో చక్ర పొంగలి, బెల్లం పొంగలి వంటి ప్రసాదాల పంపిణీ కూడా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల్లో భాగంగా ఆలయ ప్రాంగణం భక్తజనాలతో కళకళలాడుతుండగా, కార్తీకమాసపు భక్తి వాతావరణం చుట్టుపక్కల ప్రాంతాలను ఆలంకరిస్తోందని ఆలయ అధికారులు తెలిపారు.

## మోశీథా తుఫాను భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...



**-వశువుల కావరులు వాగులు దాటకూడదు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్...**

**చిన్న శంకరంపేట అక్టోబర్ 29( మన వార్త ప్రతినిధి )**

మొంథ తుఫాను తీరం దాటిన నేపథ్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ సూచించారు, ప్రజలు అత్యవసర సమయంలోనే బయటకు రావాలని వర్షాలు కురుస్తున్న సమయంలో చెట్ల కింద ఉండకూడదని పశువుల కాపరులు వాగులు, వంకలు దాటకూడదని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రజలకు సూచించారు. వర్షాల వల్ల ఏమైనా సమస్యలు ఎదురైతే అధికారిక సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని ఇప్పటికే జిల్లాలో పలు ప్రధాన రిజర్వాయర్లు నిండుకుండలా ఉన్నాయని ఈ వర్షాలతో వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని, నీటిపారుదల శాఖ అధికారులు సిబ్బంది చెరువుల వద్ద పర్యవేక్షణ ఉండాలని వాతావరణ శాఖ సూచనలు ఎప్పటికప్పుడు పాటిస్తూ ప్రజలకు తెలియజేయాలని ఆయన అధికారులకు సూచించారు అత్యవసర వైద్య సేవల విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు, ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ప్రతి గ్రామంలోని గ్రామ శాఖల ద్వారా అధికారులతో కలిసి ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు.

## తుఫాన్ పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి మునగాల తహసీల్దార్ సరిత



**కోదాడ అక్టోబర్ 29(మన వార్త ప్రతినిధి)**మోంథా తుఫాన్ పట్ల మండల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ సరిత సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆమె బుధవారం ఒక పత్రిక ప్రకటనలో మాట్లాడారు.. రానున్న నాలుగు రోజుల్లో భారీ వర్షాలు ఉన్నందున రైతులు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. వాతావరణ శాఖ సూచనల మేరకు రెండు రోజుల్లో భారీ వర్షాలు ఉన్నందున వరి కోతలు వాయిదా వేసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం తడవకుండా టార్ఫాలిన్ కవర్లు కప్పుకోవాలని సూచించారు. తుఫాన్ ముగిసే వరకు రైతులు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## మొంథ తుఫాన్ పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి...

**-చిన్న శంకరం పేట తహశీల్దార్ మాలతి...**

**చిన్న శంకరంపేట అక్టోబర్ 29 (మన వార్త ప్రతినిధి)**మొంథ తుఫాన్ పట్ల మండల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ మాలతి సూచించారు. చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని



స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆమె బుధవారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. రానున్న నాలుగు రోజుల్లో భారీ వర్షాలు ఉన్నందున రైతులు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. వాతావరణ శాఖ సూచనల మేరకు రెండు రోజుల్లో భారీ వర్షాలు ఉన్నందున వరి కోతలు వాయిదా వేసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం తడవకుండా టార్ఫాలిన్ కవర్లు కప్పుకోవాలని తెలిపారు .తుఫాన్ ముగిసే వరకు రైతులు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసర సమయంలోనే బయటకు రావాలని వర్షం పడుతున్న సమయంలో విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని ఆమె తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య


**-కాలే యాదయ్య తో కలిసి చెక్కులు పంపిణీ చేసిన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి...**

**చేవెళ్ల నియోజకవర్గం అక్టోబర్ 29:మన వార్త ప్రతినిధి** చేవెళ్ల కేంద్రంలో ని ఎంపీడీవో కార్యాలయంలో



శంకర్ పల్లి మరియు చేవెళ్ల మండలాలకి సంబంధించిన కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందచేసిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య మరియు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో , ఎంపీడీవో మాజీ జెడ్పిటిసి గోపాల్ రెడ్డి, నాయకులు వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి బలవంత్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, చంద్రమోహన్, వీరేందర్ రెడ్డి, దేవర వెంకటరెడ్డి ప్రతాప్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మధుసూదన్ గుప్తా,పాండు,ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు..

## భద్రాచలం గ్రామపంచాయతి మౌళిక సమస్యల పరిష్కారం కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం




**-పట్టణంలో అధ్వానం రహదారులు ప్రమాదాలకు కారణం...**

**-వీధి దీపాలు, డ్రైనేజిలు సక్రమంగా లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు...**

**భద్రాచలం టౌన్, అక్టోబర్ 29. (మన వార్త ప్రతినిధి).**భద్రాచలం గ్రామపంచాయతి పరిధిలో ఉన్న మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించాలంటూ ఆదివాసి కొండరెడ్ల సంఘం వ్యవస్థాపక గౌరవాధ్యక్షులు ముర్ల రమేష్ స్థానిక శాసన సభ్యులు తెల్లం వెంకటరావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ముర్ల రమేష్ మాట్లాడుతూ, దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 20 కాలనీలలో లక్ష మంది జనాభా నివసిస్తోందని, కానీ పంచాయతీ పరిధిలో రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు, కల్వర్టులు, అంతర్గత రహదారి మరమ్మతుల వంటి మౌళిక సమస్యలు తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులు మరియు సిబ్బందికి ప్రతినెల జీతాలు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని, పంచాయతీ అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేను కోరారు. భద్రాచలం పట్టణంలోని పలు అంతర్గత రహదారులు, కాలనీ రోడ్డులు, ఇందిరా మార్కెట్ రోడ్డు, జి.సి.సి రోడ్ లు అధ్వానం స్థితిలో ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల వీధులపై ఏర్పడిన గుంతలు వల్ల ద్విచక్ర వాహనదారులు జారి ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రధానంగా మార్కెట్ ప్రాంతాలు, వాణిజ్య కేంద్రాలకు వెళ్లే ప్రజలు ప్రతిరోజూ ఈ రహదారులపై ప్రయాణించాల్సి రావడంతో ప్రమాదాల భయంతో ఉంటున్నారు. వర్షాలతో నీరు నిలిచిపోవడం వల్ల గుంతలు మరింత పెద్దవిగా మారి, ప్రయాణికులు కష్టాలను ఎదుర్కొంటున్నారు. నివాసితులు, వ్యాపార వేత్తలు రహదారుల మరమ్మత్తులు తక్షణం చేపట్టాలని అధికారులను కోరుతున్నారు. పట్టణ ప్రజలకు భద్రతతో కూడిన ప్రయాణం కల్పించేందుకు సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు తెల్లం వెంకటరావు వినతిపత్రాన్ని స్వీకరించి, గ్రామపంచాయతీ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ హత్యనా టీచర్ల హత్యనా..?

**-వంగర పీవీ నరసింహారావు రెసిడెన్షియల్ పాఠశాలలో శ్రీవర్షిత ఆత్మహత్య పై ఎమ్మార్పీఎస్ ఆగ్రహం...**

**ఎల్కతుర్తి అక్టోబర్ 29 మన వార్త ప్రతినిధి** భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలోని పీవీ నరసింహారావు రెసిడెన్షియల్



పాఠశాలలో ఇటీవలే ఉరేసుకొని మృతి చెందిన విద్యార్థిని వర్షిత మరణం చుట్టూ తీవ్ర సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై ఉన్నతాధికారుల చేత సమగ్ర విచారణ జరపాలని శ్రీవర్షిత మరణించిన రోజున డ్యూటీలో ఉన్న ప్రిన్సిపాల్ మరియు టీచర్లను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ అద్దూరి అనిల్ మాదిగ కో కన్వీనర్ బొంకూరి కార్తీక్ మాదిగ బుధవారం రోజున మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వర్షిత తండ్రి తిరుపతి డార్మెంటు రూమ్‌ను స్వయంగా పరిశీలించి నా కూతురు ఉరేసుకున్న చోట తాడును కట్టుకునే ఎత్తు నాకే అందడం లేదు ఆమెకి ఎలా సాధ్యమైంది అని నా కూతురును చంపి ఆత్మహత్యగా చిత్రీకరించారని శ్రీ వర్షిత తండ్రి తిరుపతి అన్నటువంటి విషయాన్ని ఉన్న అధికారులు పరిగణంలోకి తీసుకోవాలని తెలిపారు. ఇది సాధారణ ఆత్మహత్య కాదు వర్షిత మరణం వెనుక దాగి ఉన్న అఘాయిత్యం ఉందని అన్నారు ఇది ప్రభుత్వ హత్యనా? లేక టీచర్ల చేత జరగిన హత్యనా? ప్రజలకు సమాజానికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంత పెద్ద దుర్ఘటన జరిగినా స్థానిక ప్రజాప్రతినిధులు పరామర్శించకపోవడం తీవ్రంగా ఖండించారు. శ్రీ వర్షితకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ మరియు కో- ఇన్చార్జ్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ చింతలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీకాంత్ మాదిగ, ఉపాధ్యక్షులు శనిగరం వంశీ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు చిలుముల రమేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో మృతుడు కుటుంబానికిఆర్థికసహాయం



**కల్వకుర్తి. అక్టోబర్ 29 మన వార్త ప్రతినిధి.**కల్వకుర్తి నియోజకవర్గంలోని బెక్కరగ్రామంబైండ్లనారాయణఅనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని బెక్కర గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులద్వారాతెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు & మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడు కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అట్టి కుటుంబ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీనాయకులు శేఖర్ రెడ్డి,పరశురాములు, బాల్ నాగయ్య, శ్రీశైలం, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పెస్ట్



**-కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు కుట్టుమిషన్లు ఐరన్ బాక్స్ అందజేసిన కాలే యాదయ్య మరియు ఎలుగంటి మధుసూదన్ రెడ్డి...**

**చేవెళ్ల నియోజకవర్గం అక్టోబర్ 29:మన వార్త ప్రతినిధి** చేవెళ్ల నియోజకవర్గంలోని షాబాద్ మండలం కేంద్రంలోని హైతాబాద్ గ్రామంలో మైక్రోసాఫ్ట్ అనుసంధానంతో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ మరియు విడిసీ కమిటీ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పేస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల్లో ఉన్న మహిళలకు,యువతకు రోజువారీగా సంబంధించిన వృత్తిలో వారికి అవసరమయ్యే పరికరాలు కుట్టు మిషన్లు, కూరగాయల బండ్లు, ప్లంబర్ కిట్, ఎలక్ట్రిషన్ కిట్లు, డ్రై క్లీనింగ్ మెషిన్ మరియు ఐరన్ బాక్స్ లబ్ధిదారులకు అందచేసిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య మరియు రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మైక్రోసాఫ్ట్ లీడర్ షిప్ టీం చందన,గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్,, మాజీ ఎంపీటీసీ చెన్నయ్య, మాజీ సర్పంచులు కాజ మియా, జనార్దన్ రెడ్డి, నాయకులు స్వామి, శ్రీనివాస్, రమేష్, యాదయ్య, జానీ మియా, శేఖర్ పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు..

## ప్రతి సంవత్సరం మరువక స్వాముల సేవలో పాల్గొంటున్న మన గురు స్వామి సన్నిధానం స్వాములు...



**-ఉమా శంకర్ రెడ్డి గురుస్వామి...**

**చేవెళ్ల :అక్టోబర్ 29 ( మన వార్త ప్రతినిధి)**గడచిన మూడు సంవత్సరాల ఈసారి నాలుగవ సంవత్సరం మా కందవాడ గ్రామం శ్రీశ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయంలో నుండి మహాపాదయాత్రగా వస్తున్న మా సేవలో ప్రతి సంవత్సరం తప్పక పాల్గొంటున్నా మా మన గురుస్వామి సన్నిధానం స్వాములను చూస్తే ఎంతో ఆనందంగా ఉందని ఉమా శంకర్ రెడ్డి గురుస్వామి అన్నారు. ఈరోజు అనంతపురం జిల్లా పెనుగొండ మండలం కియా కార్ల ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్న దుద్దేబండ గ్రామం శిరిడి సాయి ఆలయంలో మధ్యాహ్నం బిక్ష కార్యక్రమం కోసం మన గురు స్వామి మహా పాదయాత్ర బృందం స్వాములు ఆగడం జరిగింది. ఈరోజు భిక్షా కార్యక్రమాన్ని కందవాడ గ్రామానికి చెందిన గుర్రాల చంద్రశేఖర్ రెడ్డి, మల్గారి శ్రీధర్ రెడ్డి, బొమ్మిడి అర్జున్ రెడ్డి, కెశపల్లి శ్రీనివాస్ రెడ్డి, షేరి వికాస్ రెడ్డి లు స్వాములకు బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అని మరి సేవా కార్యక్రమంలో పాల్గొన్న వీరందరి పైన శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారు ముందు ముందు శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి సేవలో ఉంటూ సదా స్వామి భక్తి ని గురు భక్తినీ ఇదే విధంగా చాటుకోవాలని ఆ శక్తిని భక్తిని శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారు వారికి ప్రసాదించాలని మన గురు స్వామి మహా పాదయాత్ర బృందం తరపున హర్తజనరక్షకుడు సర్వబిష్టా ప్రదాయకుడు అయినా శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారిని మన గురుస్వామి మహా పాదయాత్ర బృందం తరపున వేడుకుంటున్నట్లు వారి పైన వారి కుటుంబ సభ్యుల పైన స్వామి వారి చల్లని దీవెనలు ఎల్లవేళలా ఉండాలని శ్రీ స్వామి వారిని కోరుకుంటున్నాట్లు ఉమశంకర్ రెడ్డి గురుస్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నస్కల్ గోపాల్ రెడ్డి గురు స్వామి, మనసాన్పల్లి సిద్దు గురు స్వామి, ఎన్నికేపల్లి ముత్యం రెడ్డి గురుస్వామి, వేమారెడ్డి గురుస్వామి, శంకర్ పల్లి రఘురాం రెడ్డి గురుస్వామి, మున్నా గురుస్వామి, హైతబాద్ మల్లేష్ గురు స్వామి, శ్రీరాంనగర్ రఘురాం రెడ్డి గురు స్వామి, రామంతపూర్ శ్రీకాంత్ రెడ్డి గురుస్వామి, ప్రొద్దుటూరు లక్ష్మారెడ్డి గురుస్వామి, మాసోనిగూడెం లక్ష్మణ్ రెడ్డి స్వామి, కందవాడ పురుషోత్తం రెడ్డి గురుస్వామి, శివ స్వామి, వివిధ గ్రామాల గురు స్వాములు, స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

## మెంథా తుఫాన్ ప్రభావం : అశ్వరావుపేటలో డిడిఆర్ఎఫ్ సిబ్బంది మానిటరింగ్ ప్రారంభం



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 29.( మన వార్త ప్రతినిధి).** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మెంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు డిడిఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా మోహరించారు. అశ్వరావుపేట ప్రాంతంలో నిన్నటి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో స్థానిక వాగులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో డిడిఆర్ఎఫ్ సిబ్బంది అక్కడి పోలీసు అధికారులతో కలసి మానిటరింగ్ చేపట్టారు. అశ్వరావుపేట సి.ఐ నాగరాజు, ఎస్సై టి. యయాతి రాజు ఆధ్వర్యంలో సిబ్బంది వర్షాలతో ముంపు ప్రమాదం ఉన్న ప్రాంతాలను పర్యవేక్షిస్తూ నిర్వాసిత ప్రాంతాల పరిస్థితిని పరిశీలించారు. ప్రజలకు జాగ్రత్తలు పాటించాలని, అనవసర రహదారుల ప్రయాణం నివారించాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించాలనే సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ప్రజల భద్రత కోసం అన్ని విభాగాల మధ్య సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు విభాగాలు సన్నద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు.


## మొదటి ప్రయత్నంలోనే మెడికల్ సీటు..



**-ప్రయత్నమే విజయం అని నిరూపించిన బొంగోని నిశిత..**

**ఇల్లంతకుంట,అక్టోబర్ 29 (మన వార్త ప్రతినిధి):**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట పట్టణానికి చెందిన బొంగోని నిశిత మొదటి ప్రయత్నంలోనే ఎంబీబీఎస్ సీటు సాధించి అందరి ప్రశంసలు పొందింది.మొదటి దశ కౌన్సెలింగ్‌లో భూపాలపల్లి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో,రెండో దశలో మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు లభించింది.రాష్ట్ర ర్యాంక్ 2708,ఆల్ ఇండియా ర్యాంక్ 146432 సాధించడం ద్వారా నిశిత తన ప్రతిభను చాటుకుంది.ఎటువంటి లాంగ్‌టర్మ్ కోచింగ్ లేకుండా ఈ విజయాన్ని సాధించడం విశేషం.నిశిత పాఠశాల విద్యను కేరళ మోడల్ హైస్కూల్,ఇల్లంతకుంటలో,ఇంటర్ విద్యను ఆల్ఫోర్స్ జూనియర్ కాలేజ్,కొత్తపల్లిలో పూర్తి చేసింది.తల్లిదండ్రులు బొంగోని సత్యనారాయణ,జ్యోతి తమ కుమార్తె విజయంపై ఆనందం వ్యక్తం చేశారు.గ్రామస్థులు,బంధువులు,ఉపాధ్యాయులు నిశితను అభినందించారు.

## కోహెడ మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి



**-సామాజిక కార్యకర్త, కంటెస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు...**

**అక్టోబర్ 29 కోహెడ (మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో కొత్త ఆధార్ కేంద్రంను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కి సామాజిక కార్యకర్త, కంటెస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.ఆధార్ కార్డులకు ఆధార్ అనుసంధానంకు కోహెడలో ఆధార్ సెంటర్ ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యధోరణితో పనిచేయక ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లి వందలో అయిపోయే ఆధార్ కు వేల రూ"లు వెచ్చిస్తున్న పరిస్థితి నెలకొంది. కోహెడలో ఆధార్ సెంటర్ రెగ్యులర్ గా నడిచేవిధంగా సంబంధిత అధికారులు చొరవ చూపాలని అన్నారు. అదేవిధంగా గతంలో కోహెడకు వచ్చిన పర్మినెంట్ ఆధార్ సెంటర్ ఎక్కడుందని ప్రశ్నించగా... జిల్లా మీసేవ అధికారులు హడావుడిగా వచ్చి ప్రారంభించి వారం తిరగకముందే మళ్ళీ అధికారుల అలసత్వంతో ఆధార్ సెంటర్ సేవలు ప్రజలకు అందుబాటులో లేకుండా పోయిందని కోహెడ మండలం అంటే సిద్దిపేట జిల్లా అధికారులకు ఎందుకు చిన్నచూపో అర్థంకావడం లేదని ప్రతిదానికీ ఆధార్ అనుసంధానం చేయడం మూలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పిల్లల ఆధార్ అనుసంధానం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లి డబ్బులు ఎక్కువగా వెచ్చించి ఇబ్బందులు పడుతున్నారని ప్రజాలవసరాల రీత్యా కోహెడలో రెగ్యులర్ గా నడిచే ఆధార్ సెంటర్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకరావాలని ప్రభుత్వానికి, సంబంధిత అధికారులను కోరారు.

## మెంథా తుఫాన్ ప్రభావం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి



**కోదాడ అక్టోబర్ 29 (మన వార్త ప్రతినిధి)**మెంథా తుఫాన్ ప్రభావం వల్ల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల కోదాడ నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కోరారు. బుధవారం ఒక ప్రకటనలో ఎమ్మెల్యే మాట్లాడారు.. వరదల ప్రవాహానికి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు ముందస్తు హెచ్చరికలు జారీచేయాలని పేర్కొన్నారు.చెరువు కట్టలు, పాత వంతెనలు,ఇతర ప్రాణహాని కలిగించే విద్యుత్ తీగలు,స్తంభాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్, ఆర్అండ్‌బీ,రెవెన్యూశాఖ, పంచాయతీరాజ్ శాఖ అధికారులకు సూచించారు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.భారీ వర్షాలు మరో నాలుగు రోజులు ఉన్నాయని,వాతావరణ శాఖ సూచించిన క్రమంలో కోదాడ నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.అవసరమైతే తప్ప ఇళ్లలో నుంచి బయటకు రాకూడదని, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల కాలనీవాసులు తగు జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిదంగా విద్యుత్ స్తంభాలు,పురాతనమైన ఇళ్లకు దూరంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.

## మధిరను వెంటాడుతున్న ముంపు సమస్య..

**-చిన్న వర్షానికే నీట మునుగుతున్న కాలనీలు...**

**-డ్రైనేజీ రోడ్లు ఏర్పాటు చేయాలని కాలనీ ప్రజలు నిరసన...**

**మధిర,అక్టోబర్ 29(మన వార్త):**మధిరలో వరద ముంపు సమస్యలు వెంటాడుతున్నాయి.చిన్న పాటి వర్షం పడిందంటే కాలనీల ప్రజల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.ముఖ్యంగా మధిర పట్టణంలోని ముస్లిం కాలనీ,హనుమాన్ కాలనీ,ఎంప్లాయిస్ కాలనీలను వరద నీరు ముంచెత్తుతుండడంతో వర్షాన్ని చూసి ఇక్కడి ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.ప్రతీ వర్షాకాలంలో ఈ సమస్య పునరావృతం అవుతున్నప్పటికీ దీనికి శాశ్వతంగా పరిష్కరించడంలో ప్రజాప్రతినిధులు,అధికారులు చొరవ చూపడం లేదని స్థానికులు మండిపడుతున్నారు.ముంపు సమస్య గురించి వారికి ఎన్ని పర్యాయాలు విన్నవించినా పట్టించుకోవడం లేదని,సమస్య రోజు రోజుకు మరింత జఠిలంగా మారుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బుధవారం బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షానికి ఆ కాలనీల్లో వర్షపు నీరు రావడంతో ఇండ్లల్లో ఉండే పరిస్థితి లేదని సిపిఎం బృందానికి సమస్యను వివరించిన కాలనీవాసులు వారితో కలిసి మధిర-వైరా ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ,ప్రతి యేటా వర్షాకాలం వచ్చిందంటే మధిర ముస్లిం కాలనీ, హనుమాన్ కాలనీ, ఎంప్లాయిస్ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.వర్షంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రజా ప్రతినిధులు,అధికారులు ఏనాడు పట్టించుకోలేదని ఆరోపించారు.అధికారులు వర్షం ముంపు ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చూపాల్సి ఉండగా వారు అలాంటివేమీ చేయలేదని మండిపడ్డారు.కాలనీల్లో డ్రైనేజీ లేకపోవటం కారణంగానే వరద నీరు ఇండ్లలోకి చేరుతుందని, రోడ్లు డ్రైనేజీలు వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శిలం నరసింహారావు, మండల కార్యదర్శి మందా సైదులు, డివిజన్ నాయకులు పాపినేని రామ నరసయ్య, పట్టణ కార్యదర్శి పడకంటి మురళి,కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## లొంగిపోయిన మావోయిస్టులకు చెక్కుల రూపంలో రివార్డు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్ చేతులమీదుగా అందజేత



**కొత్తగూడెం, అక్టోబర్ 29. ( మన వార్త ప్రతినిధి).** నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పనిచేస్తూ ఇటీవల జిల్లా పోలీసులు ఎదుట లొంగిపోయిన ముగ్గురు సభ్యులకు ప్రభుత్వం మంజూరు చేసిన రివార్డు నగదును జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్ బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమం ఎస్పీ కార్యాలయంలో జరిగింది.లొంగిపోయిన వారి వివరాలు: రామ్ సింగ్ కొడే ఏ నరోటి మనీష్ ఏ లోకేష్ ఏ ఆకాష్ (40 సంవత్సరాలు), దేవ్ గావ్ గ్రామం, ఏడ్కా పోలీస్ స్టేషన్, కాంకేర్, నారాయణపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం ౧ రూ. 5,00,000, ముచ్చికి సోందాల్ ఏ నరేష్ (30 సంవత్సరాలు), రాంపూర్ గ్రామం, ఉసూర్ పోలీస్ స్టేషన్, బీజాపూర్ జిల్లా ౧ రూ. 3,75,000, సోడి భీమే (30 సంవత్సరాలు), దులెడ్ గ్రామం, చింతగుప్ప పోలీస్ స్టేషన్, సుక్మా జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం ౧ రూ.75,000. మొత్తం రూ. 9,50,000 విలువైన రివార్డు నగదును చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ, లొంగిపోయిన వారికి ప్రభుత్వం నుంచి అందించే రివార్డు నగదు వారి పునరావాసం కోసం మంజూరైందని తెలిపారు. మావోయిస్టు పార్టీ నాయకులు పాత సిద్ధాంతాల పేరిట అమాయక ఆదివాసీలను మోసం చేసి చట్టవ్యతిరేక చర్యలకు ప్రేరేపిస్తున్నారని విమర్శించారు. నిషేధిత పార్టీలో ఇంకా ఉన్న సభ్యులు ఆయుధాలను విడిచిపెట్టి ప్రజాస్వామ్య మార్గాన్ని ఎంచుకోవాలని, లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరఫున అన్ని రకాల సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే వారు స్థానిక పోలీసు అధికారుల ద్వారా లేదా నేరుగా ఎస్పీ ఎదుట లొంగిపోవాలన్నారు.

## ఎల్ఐసి ని ప్రైవేట్ కార్పొరేట్ అదానీకి అప్పగించిన కేంద్రం..

**-డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సిపిఐ శతజయంతి ముగింపు ఉత్సవాల భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి...**

**-మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలి...**

**-సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎల్ఐసిలో ఉన్న రూ. 33 వేల కోట్ల ప్రజల బీమా సొమ్మును ఆదానీ కంపెనీకి కట్టబెట్టి కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగ వ్యవహరిస్తుందని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి ఆరోపించారు. బుధవారం రోజున సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కౌన్సిల్ సమావేశం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఎండీ ఇమ్రాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎల్ఐసి అనేది కోట్లాది ప్రజల నమ్మకానికి ప్రతీక. ఈ సంస్థను ప్రైవేటు కంపెనీల చేతుల్లోకి వదిలేయడం అంటే ప్రజల భవిష్యత్తుతో ఆటలా డటమే. కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు బహుమతిగా ఇస్తూ , ప్రజా రంగ సంస్థలను క్రమంగా బలహీన పరుస్తోందని , ప్రభుత్వం నిర్ణయాని వ్యతిరేకిస్తూ ప్రజలు తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మం వేదికగా డిసెంబర్ 26న జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవ ముగింపు బహిరంగ సభ ఓ చారిత్రాత్మక ఘట్టంగా మిగిలిపోతుందని ఇందు కోసం ప్రతి కార్యకర్త నడుం బిగించాలని ఖమ్మంకు తరలిరావాలని పిలుపునిచ్చారు.సిపిఐ 100 సంవత్సరాల ప్రస్థా నంలో అనేక పోరాటాలు , ఉద్యమాలు నిర్మించిందని , దేశ స్వతంత్ర పోరాటంలో అగ్ర భాగం నిలిచిందని , తెలంగాణ సాయుధ పోరాటం నడిపి రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదే అన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఆర్.ఆర్.ఆర్ లో భూములు కోల్పోతున్న రైతులను ఆదు కోవాలని , బీసీ రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదం తెలుపాలని , వాతావరణంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతిని రైతంగం తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన వరి ధాన్యం , పత్తిని మద్దతు ధరతో కొనుగోలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదన్నారు. వరి , పత్తి తేమ శాతం పేరుతో ఇబ్బందులు పెట్టకుండా వెంటనే కొనుగోలు చేయాలని కోరారు. వరి ధాన్యాన్ని తడవకుండా కాపాడుకోవడానికి రైతులకు సరైన వసతులు కల్పించాలని ప్రభుత్వాని కోరారు. అదేవిదంగా ఖమ్మంలో డిసెంబర్ 26న జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండీ ఇమ్రాన్ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి , జిల్లా సహాయ కార్యదర్శులు బోలగాని సత్య నారాయణ , చేడే చంద్రయ్య , రాష్ట్ర సమితి సభ్యులు గోద శ్రీరాములు , జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య , కళ్లెం కృష్ణ గౌడ్ , ఏశాల అశోక్ , ఇంజ హేమలత , వడ్లకొండ భరతమ్మ తదితరులు పాల్గొన్నారు.




## దళితుల ఆత్మగౌరవానికి చలో హైదరాబాద్



**-నవంబర్ 1న హైదరాబాద్‌లో దళితుల ఆత్మగౌరవ నిరసన కార్యక్రమం..**

**ఇల్లంతకుంట,అక్టోబర్ 29 (మన వార్త ప్రతినిధి):**ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు,నవంబర్ 1న హైదరాబాద్‌లో జరగనున్న దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీ కోసం మండలంలోని దళితులు పెద్దఎత్తున హాజరుకావాలని ఎమ్మెల్యే ఎంపీడీఎస్ నాయకులు పిలుపునిచ్చారు.ఈ ర్యాలీని విజయవంతం చేయడం ద్వారా దేశంలో దళితుల హక్కుల పరిరక్షణకు పెద్ద సంకేతం ఇస్తామని ఎమ్మెల్యే మండల అధ్యక్షులు మంద రాజు మాదిగ తెలిపారు.బుధవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాదిగ మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్‌పై జరిగిన దాడికి ఇప్పటివరకు కేసు నమోదు చేయకపోవడం దళితులపై జరుగుతున్న అన్యాయం అని విమర్శించారు.దేశంలోనే అత్యున్నత న్యాయస్థానానికి అధిపతిగా ఉన్న దళితుడికే రక్షణ లేకుంటే,సామాన్య దళితుడి పరిస్థితి ఎలా ఉంటుంది..అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పి జిల్లా అధికార ప్రతినిధి గుండ్రెడ్డి రాజు మాదిగ,మండల ఉపాధ్యక్షుడు కాసుపాక సురేష్ మాదిగ,మండల ప్రధాన కార్యదర్శి సావనపెల్లి శంకర్ మాదిగ,సీనియర్ నాయకులు బడుగు లింగం,తడ్కపెల్లి రాములు,సంపతి కొమురయ్య,ఎర్ర దేవరాజు,సావనపెల్లి ప్రభాకర్,బోయిని మహేష్,కొమ్ముల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు మండలఅభివృద్ధిపై ఎలాంటి చర్చకైన సిద్ధం



**పెబ్బేరు.అక్టోబర్ 29 (మన వార్త ప్రతినిధి)**పెబ్బేరు పట్టణ, మండల అభివృద్ధిపై వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి సీత కన్ను వేశారని మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్,వైస్ ఛైర్మన్లు కరుణశ్రీ, కర్రెస్వామిలు ఆరోపించారు. బుధవారం పెబ్బేరు ప్రెస్ క్లబ్లో నిర్వహించిన ప్రెస్ మీట్లో వారు మాట్లాడారు.మంగళవారం నాడు కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ పెట్టి గత బీఆర్ఎస్ పాలకవర్గం,మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పెబ్బేరు పట్టణాన్ని అభివృద్ధి చేయలేదని అవాక్కులు, చావాక్కులు పేల్చారని అన్నారు. రూ. 4 కోట్ల మిగులు బడ్జెట్ ను డివైడర్ పేరిట వాడుకొని కమీషన్ దందాలు చేశారని ఆరోపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మున్సిపాలిటీలో ఏ పని చేయాలన్నా ముందుగా బీఆర్ఎస్ కౌన్సిలర్ల కంటే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లకే అధిక ప్రాధాన్యం ఇచ్చి ప్రతి తీర్మాణంవారి ఆమోదం పొందిన తరవాతనే ప్రతిపాదించేవారిమని చెప్పారు. ఆనాడు మిగులు బడ్జెట్ వాడుకున్నారని ఎందుకు ప్రశ్నించలేదు అని మండిపడ్డారు. తమ పాలకవర్గం కాలపరిమితి ముగిశాక అధికారులే మున్సిపల్ కార్మికులతో అన్ని పనులు చేయిస్తున్నారని చెప్పారు. దీంతో రోజూ రావాల్సిన చెత్త ట్రాక్టర్లు 3 రోజులకోసారి వస్తున్నాయని, చెత్త ఎక్కడ పడితే అక్కడ వేస్తుండటంతో దోమలు వ్యాపించి పిల్లలు, పెద్దలు రోగాల బారిన పడుతున్నారని వాపోయారు. ఫాగింగ్ కూడా సరిగా చేయడంలేదని అన్నారు. స్లమ్ ఏరియాలుగా ఉన్న 1, 2, 9 వార్డుల్లో డ్రైనేజీని సరిచేసి సీసీ రోడ్లు వేయించింది తమ హయాంలోనే అని చెప్పారు. మా ఎమ్మెల్యే నిధులు తెచ్చాడు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారు.. మీరు 30.19 ఎకరాలు తీసుకొస్తామని గాలి మాటలు చెప్పారు తీసుకురండి అని సవాల్ విసిరారు. అవసరమైతే పెబ్బేరు అభివృద్ధిపై కాంగ్రెస్ నాయకులతో డిబెట్ పెట్టి ప్రజల మధ్యలో కూర్చొని ఎలాంటి చర్చకైనా తాము సిద్ధమని సవాల్ విసిరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డి, నాయకులు చిన్న ఎల్లా రెడ్డి, పార్వతి, రాజశేఖర్, భారతమ్మ, సాయి రెడ్డి, వేణు, మోహన్న, బాలస్వామి, కతలయ్య, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## గొల్లగూడెం మామిడాల నరేష్ వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే



**-కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు...**

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 29 (మనవార్త ప్రతినిధి)** సుజాతనగర్ మండలం గొల్లగూడెం గ్రామంలో మామిడాల వెంకయ్య కుమారుడు మామిడాల నరేష్ వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు నూతన వధూవరులను ఆశీర్వదించారు. హైదరాబాద్ వెళ్లే కార్యక్రమం ఉన్నప్పటికీ, ఉదయాన్నే గ్రామానికి వచ్చి వధూవరులను ఆశీర్వదించడం గ్రామ ప్రజల్లో హర్షాన్ని కలిగించింది. "ఎన్నో పనుల నడుమ మా పిలుపు మేరకు హాజరై ఆశీర్వదించినందుకు ఎమ్మెల్యే సాంబశివరావు కూ ధన్యవాదాలు" అని మామిడాల కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ "సాంబశివరావు పేదల మనిషి. ప్రజల పిలుపు వస్తే ఎప్పుడైనా చేరుకునే సేవాభావి నాయకుడు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వీర్ల మల్లేష్, వీర్ల దుర్గాప్రసాద్, జక్కుల రాములు తదితరులు పాల్గొన్నారు. గొల్లగూడెం గ్రామ ప్రజలు, బంధుమిత్రులు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున హాజరై వేడుకను సందడిగా నిర్వహించారు.

## బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో 18 వ రోజు నిరాహార దీక్ష



**-పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేసిన నాయకులు...**

**షాబాద్ అక్టోబర్ 29 (మన వార్త ప్రతినిధి )**42 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో తలపెట్టిన నిరాహార దీక్ష 18 వ రోజుకి చేరుకుంది. ఈ సందర్భంగా 18 వ రోజు షాబాద్ మండల పద్మశాలి సంఘం నాయకులు దీక్షకు కూర్చున్నారు. సంఘం నాయుకులు మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు మా పోరాటం చేస్తూనే ఉంటమ్మన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి నాయకులు ఏసాల చంద్రశేఖర్, బాషా నరసింహులు, నర్సింలు, వేణు, కర్ణాకర్, రాజు, సతీష్, సాధన సమితి సభ్యులు నక్క శ్రీనివాస్ గౌడ్, వెంకట్ యాదవ్, రాపోలు నర్సింలు, తమ్మాలి రవీందర్, రమేష్ యాదవ్, రాము, చంద్రయ్య, వేణు, రమేష్, బాలరాజ్, చంద్రమౌళి, సత్యనారాయణ, శివ తదితరులు నిరాహార దీక్షలో పాల్గొన్నారు..

## లోతట్టు గ్రామ ప్రజలు మరియు రైతులు అప్రమత్తంగా ఉండాలి



**-శ్రీరంగాపూర్ మండల తహసీల్దార్ రాజు...**

**శ్రీరంగాపురం అక్టోబర్ 29 : (మన వార్త ప్రతినిధి)** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రంగసముద్రం రిజర్వాయర్ లోతట్టు గ్రామల ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల తహసిల్దార్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజర్వాయర్ నీటిమట్టం పెరుగుతున్న నేపథ్యంలో నీటిపారుదల అధికారులు బుధవారం ఉదయం ఒక గేటుని ఎత్తి నీటిని దిగువకు వదలడం జరిగిందని,దిగువ ప్రాంతాల ప్రజల అప్రమత్తంగా ఉండి ఎలాంటి ప్రాణ నష్టం,పంట నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,అవసరమైతే తప్ప ఎక్కడికి వెళ్ళవద్దని వారు లోతట్టు ప్రాంత ప్రజలకు సూచించారు.

## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి:ఎస్సై నరేష్



**మల్యాల, అక్టోబర్ 29 ( మన వార్త ప్రతినిధి)** మొంథా తుఫాన్ తీవ్రత దృష్ట్యా మల్యాల మండలంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని, రోడ్డుపై వెళ్లేటప్పుడు వాహనదారులు గుంతలను గమనించాలని సూచించారు. మండలంలోని చెరువులు, కుంటలు ఇప్పటికే నిండుకుండలా ఉన్నందున, ఈ తుఫాన్ ప్రభావంతో మరింత ఉధృతంగా మారనున్న నేపథ్యంలో ప్రజలందరూ జాగ్రత్త వహించాలని ఎస్సై పేర్కొన్నారు.

## రేపు నిర్వహించే గ్రీవెన్స్ డే రద్దు...



**-నేడొక ప్రకటనలో తెలిపిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రతి గురువారం ప్రజల సమస్యలను పరిష్కరించే గ్రీవెన్స్ డే కార్యక్రమం ను రద్దు చేయడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు నేడొక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లాలోని ప్రజలు భారీ వర్షాలు కురుస్తున్నందున , ప్రజలు కలెక్టరేట్ కు వచ్చి ఇబ్బందులు పడవద్దనే ఉద్దేశంతో ఈ గ్రీవెన్స్ ను రద్దు చేయడం జరిగిందని , తదుపరి వచ్చే గురువారం గ్రీవెన్స్ యధాతధంగా ఉంటుందన్నారు.

## మార్కెట్ కు మూడు రోజులు సెలవు...



**జమ్మికుంట, అక్టోబర్ 29( మన వార్త ప్రతినిధి):**మొంథ తుఫాను కారణంగా వర్షం వ్యవసాయ మార్కెట్ కు మూడు రోజులు సెలవు ప్రకటిస్తున్నట్లు మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్నా సదానందం తెలిపారు. తిరిగి సెప్టెంబర్ 03 సోమవారం మార్కెట్ యార్డులో క్రయవిక్రయాలు కొనసాగుతాయని రైతులు గమనించాలని తెలిపారు.

## మొంథా తుఫాన్ తో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 29 (మన వార్తా ప్రతినిధి)** మోంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేసారు..ప్రజలు సాధ్యమైనంత వరకు ఇళ్ల నుంచి బయటకు రాకుండా ఉండాలని కోరారు.. అత్యవసర పరిస్థితుల్లో అధికారులకు సమాచారం అందించాలని ఆమె సూచించారు.. మత్స్యకారులు చేపల వేటకు,పశువులను ఏరులలోకి చెరువులోకి తీసుకువెళ్ళొద్దన్నారు..ప్రజలు అవసరమయితే తప్ప ప్రయాణాలు చేయాలని,రాత్రి వేళల్లో వర్ష ప్రభావంతో వచ్చే వరద ఉధృతిని అంచనా వేసుకొని అప్రమత్తంగా ఉండాలన్నారు..విద్యుత్ స్తంభాలకు,విద్యుత్ ఉపకరణాలకు దూరంగా ఉండాలని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని వాళ్లకు తగిన విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## మొంథా తుఫాన్ తో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి...

**-అత్యవసరం అయితేనే ఇంట్లో నుండి బయటకు రాండి...**
**-అధికారులందరు అప్రమత్తంగా ఉండాలి...**
**-ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు పర్యవేక్షించాలి...**
**-జూమ్ మీటింగ్ ద్వారా సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**



**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి** భారీ వర్షాల నేపథ్యంలో బుధవారం రోజు జూమ్ మీటింగ్ ద్వారా జిల్లాలో చేపట్టాల్సిన చర్యల గురించి అదనపు కలెక్టర్ లు , రెవిన్యూ , ఆర్డీవో , పోలీస్ , ఇరిగేషన్ , ఈ ఈ ఆర్ అండ్ బి , ఫైర్ , మున్సిపల్ కమిషనర్ లు , తాసిల్దార్లు , ఎంపీడీవోలు అన్ని శాఖలకు చెందిన జిల్లా , మండల , గ్రామ స్థాయి అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా వర్షాల నేపథ్యంలో..ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు రెండు , మూడు రోజులు భారీ వర్షాలు ఉన్నందువలన ప్రతి గ్రామంలో ప్రజలు ఎవ్వరు కూడా అనవసరంగా బయట రావద్దని , ప్రయాణాలు చేయవద్దని , శిదిలావస్థ ఇండ్లలో నివసించ కూడదని తెలిపారు. ఆలా నివసించిన వారిని గుర్తించి వేరే సురక్షిత ప్రదేశాలకు తరలించాలి. మూసి పరివాహక ప్రాంతాలలో మూసి నదిలోనికి చేపలు పట్టడానికి , పశువులను కానీ ఎవ్వరిని పోనివ్వొద్దని సూచించారు. చెరువులు అలుగుల వద్దకి కూడా ఎవ్వరిని పోనివ్వకుండా చూడాలన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి సిబ్బంది అందరు కూడా తగు జాగ్రత్తలు తీసుకోని మీ విధులు నిర్వహించాలన్నారు. కరెంటు స్తంబాలు ట్రాన్స్ఫర్మర్స్ ముట్టు కోవద్దని పశువులను కూడా వర్షాలకు బయటకు వదలకుండా చూడాలని తెలిపారు. మీ గ్రామం పంచాయతీ సెక్రటరీలకు చెప్పి గ్రామంలో టామ్ టామ్ వేపించి ప్రజలు ఎవ్వరు కూడా బయటకు రావద్దని అవగాహన కల్పించాలన్నారు. చెరువుల వద్దకు , కాలువల వద్దకు ఎవ్వరిని పోవద్దని సంబంధిత అధికారులకు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడువకుండా టార్పాలిన్ లు కప్పి ధాన్యం తడవకుండా చూడాలన్నారు. మెడికల్ సిబ్బంది గ్రామాలలో అందుబాటులో ఉంటూ వ్యాధులు ప్రబల కుండా తగు చర్యలు తీసు కోవాలని వైద్య అధికారులకు తెలిపారు. లో లెవెల్ కాజ్ దారులు వద్ద ప్రవాహం ఎక్కువ ఉన్న ప్రదేశాలలో పోలీస్ , రెవెన్యూ , పంచాయతీ రాజ్ శాఖలు టీం సమన్వయంతో ప్రజలను వాగులు చిన్న చిన్న బ్రిడ్జిలు దాట కుండా బారికే డ్ లను అడ్డం పెట్టి సిబ్బందిని నియమించాలన్నారు. వర్షాల వలన పిడుగులు పడే అవకాశం ఉన్నందున చెట్ల కింద ఎవ్వరు ఉండదని సూచించారు. జిపిఓలు , విఆర్ఏలు , పంచాయతీ సెక్రటరీలు అందరు కూడా మీ గ్రామాలలో తిరిగి ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరుగకుండా చూడాలని , ప్రజలను ఎప్పటి కప్పుడు అప్రమత్తం చేయాలని తెలిపారు. శిలవస్థ భవనాల్లో ప్రజలు ఉండకుండా చూడాలని , ఆ చుట్టూ పక్కల కుడా ఎవరు వెళ్లకుండా అవగాహన పరచాలని...దగ్గరలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు తెలియ జేయాలన్నారు. ఈ జూమ్ మీటింగ్ లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వ్యక్తికి ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

**-కొత్తగూడెం లీగల్ బ్యూరో...**

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 29 (మనవార్త ప్రతినిధి)** కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి కె. కిరణ్ కుమార్ బుధవారం తీర్పు వెలువరించారు. హత్యాయత్నం కేసులో మాచర్ల ఏసుబాబు అనే వ్యక్తికి ఏడు సంవత్సరాల కఠిన కారాగార




శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధించారు. జరిమానా చెల్లించలేకపోతే మూడు నెలల సాధారణ జైలుశిక్ష అనుభవించాల్సిందిగా ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్‌కు చెందిన పిప్పళ్ళ సుమంత తన అక్క రాజేశ్వరి హత్య ఘటనపై ఫిర్యాదు చేశారు. రాజేశ్వరి సుమారు ఇరవై సంవత్సరాల క్రితం డోర్నకల్ మండలం చిక్కుడు గ్రామానికి చెందిన కొలిపాక అశోక్‌తో వివాహం జరిగింది. దంపతులు పాల్వంచ మండలం మంచి కంటినగర్‌లో ఇల్లు కట్టుకుని నివసిస్తున్నారు. వారిద్దరికీ సంతానం ఉంది. గత కొంతకాలంగా రాజేశ్వరి ఎదురింటి వ్యక్తి మాచర్ల ఏసుబాబుతో తరచూ ఫోన్‌లో మాట్లాడుతుండడంతో భర్త అశోక్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. పెద్దమనుషుల సాయంతో సర్దిచెప్పినా పరిస్థితి మారలేదు. ఈ నేపథ్యంలో ఏసుబాబు తన భార్యతో మాట్లాడడాన్ని ఆపలేదనే అనుమానం అశోక్‌లో కలిగింది. 2019 నవంబర్ 5న అశోక్ కోపంతో భార్య రాజేశ్వరిని రాడ్డుతో తలపై కొట్టాడు. ఆమె రక్తపు మడుగులో పడిపోవడంతో తానే ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనను పిప్పళ్ళ సుమంతకు తెలియజేయగా, అశోక్ తమ్ముడు శ్రీనాథ్ తన స్నేహితుడు భూక్య కోటేశ్వరరావును సంఘటనా స్థలానికి పంపించాడు. అతను రాజేశ్వరి రక్తపు మడుగులో పడి ఉండగా, అశోక్ ఉరివేసుకున్నట్లు గుర్తించాడు. గాయపడిన రాజేశ్వరిని పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించింది. ఈ ఘటనపై పాల్వంచ టౌన్ పోలీసు కేంద్రంలో అప్పటి ఎస్.ఐ జె. ప్రవీణ్ కేసు నమోదు చేశారు. అనంతరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు ఎం. అబ్బయ్య, పి. నవీన్ దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు. విచారణ సందర్భంగా కోర్టు 16 మంది సాక్షులను విచారించింది. మాచర్ల ఏసుబాబు నేరం నిర్ధారితమైంది. న్యాయమూర్తి ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.10,000 జరిమానా విధించారు. జరిమానాలో రూ.9,000 చనిపోయిన అశోక్ కుమారుడు కొలిపాక భీమ్ ప్రకాష్‌కి ఫిక్స్ డిపాజిట్ రూపంలో అప్పీల్ కాలం ముగిసిన తరువాత ఇవ్వాలని, మిగతా రూ.1,000 ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని కోర్టు ఆదేశించింది. ప్రాసిక్యూషన్ తరఫున అదనపు ప్రజా అభియోజకుడు కారం రాజారావు వాదనలు వినిపించారు. కోర్టు విధుల్లో ఎస్.ఐ జి. రాఘవయ్య, కోర్టు లైజాన్ అధికారి ఎం. శ్రీనివాస్, కానిస్టేబుల్ జరుపుల రవి సహకారం అందించారు.

## తుఫాన్ తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: భూపతి శ్రీనివాసరావు బి ఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 29 (మనవార్త ప్రతినిధి)** రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న మొంథా తుపాన్ ప్రభావం మూడు నుండి నాలుగు రోజులపాటు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో, చంద్రుగొండ మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు భూపతి శ్రీనివాసరావు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భూపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ "వర్షాల సమయంలో అత్యవసర అవసరాలు తప్ప దూర ప్రయాణాలు మానుకోవాలి. వరద ముంపు ప్రాంతాలు, వాగు వంకలు దాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు బయటకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండాలి. ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే తక్షణమే స్థానిక నాయకులు లేదా అధికారులను సంప్రదించాలని" ఆయన అన్నారు. అలాగే, నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ "ప్రతి నాయకుడు తన పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉండాలి. వర్షాల కారణంగా సమస్యలు ఎదుర్కొంటున్న కుటుంబాలకు వెంటనే సహాయం అందించాలి. అవసరమైతే ప్రభుత్వం, స్థానిక సంస్థలతో సమన్వయం చేసుకుని సహాయక చర్యలు చేపట్టాలి," అని భూపతి శ్రీనివాసరావు సూచించారు. చివరగా ఆయన ప్రజలను ఉద్దేశించి తెలిపారు. "రాబోయే మూడు రోజుల వర్ష ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని కోరుతున్నాను," అని తెలిపారు

## శ్రీ సంతాన మల్లికార్జున క్షేత్రంలో కార్తీక వైభవం...

**–అమ్మవారికి స్వర్ణ కిరీట ధారణ చేసిన కంచి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి...**
**–మహా పూర్ణాహుతిలో పాల్గొన్న వర్గల్ క్షేత్ర వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ చంద్రశేఖర శర్మ...**



**గజ్వేల్ అక్టోబర్ 29 మన వార్త ప్రతినిధి** మర్పడగ శ్రీ సంతాన మల్లికార్జున క్షేత్రంలో బుధవారం కార్తీక వైభవం సంతరించుకుంది. ఈ పర్వదినాలను పురస్కరించుకొని ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ హరినాథ శర్మ ఆధ్వర్యంలో తీర్చిదిద్దిన స్వర్ణ కిరీటాన్ని వేద పండితుల మంత్రోచ్ఛరణలు, భక్తుల జయ జయ ధ్వానాల మధ్య కంచి పీఠాధిపతి జగద్గురువు, శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ శ్రీ అమ్మవారు విజయదుర్గ మాతకు అలంకరింపజేశారు. మొదటగా కంచి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి క్షేత్రంలో ప్రత్యేక పూజలు, హెూమాధి కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ గురు మధనానంద పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి, వర్గల్ క్షేత్ర వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి తదితరులు ఈ కార్యక్రమాల్లో పాల్గొనగా, శ్రీ స్వామి వారు భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. భారతీయ సంస్కృతిలో కార్తీకమాసానికి అత్యంత ప్రాముఖ్యత ఉండగా, శివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన మాసమని స్పష్టం చేశారు. ముఖ్యంగా కార్తీక వెలుగులు అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించనుండగా, స్వామివారిని అర్చిస్తే అనంతమైన పుణ్య ఫలాలు దక్కుతాయని పేర్కొన్నారు. కాగా భగవన్నామస్మరణతో ఆధ్యాత్మిక చింతన, మానసిక ప్రశాంతత దక్కి అంతా మంచే జరుగుతుందని, లోక కళ్యాణార్థం చేపట్టిన ఈ మహత్కార్యం సత్ఫలితాలిస్తుందని, సఫలీకృతం అవుతుందని అన్నారు. ఈ ఉత్సవానికి విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు, మహా ప్రసాదం అందజేశారు. అలాగే ఈ పుణ్య కార్యానికి సహకరించిన దాతలు, భక్తులపై శ్రీ సంతాన మల్లికార్జున స్వామివారి సంపూర్ణ ఆశీస్సులు ఉంటాయని క్షేత్ర వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ, డాక్టర్ హరినాథ శర్మ స్పష్టం చేశారు.

## 108 బంగారు పుష్పాలతో శ్రీనివాసుడికి అష్టదళ పాదపద్మార్చన



**–సకాలభిష్టకై సత్యనారాయణ స్వామి వ్రతం...**
**–సకల పుణ్య ప్రాప్తి కొరకు కార్తీక దామోదర హవనం...**
**–శోభాయమానంగా స్వర్ణగిరీశుడి నిత్య కళ్యాణ మహెూత్సవం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి** తెలంగాణ ప్రముఖ వైష్ణవ పుణ్య క్షేత్రమైన తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో బుధవారం రోజు సకల పుణ్య ప్రాప్తి కొరకు కార్తీక దామోదర హవనంను నిర్వహించిన అనంతరం సకాలభిష్ట సిద్ధి కొరకై శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరించారు. అనంతరం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవింద ములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో శ్రీవారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. ఉదయం 10:30 లకు పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి నిత్య కళ్యాణ మహెూత్సవం ఆలయ ప్రధానా అర్చకులు దిట్టకవి శ్రవణ్ స్వామి దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. నిత్య అన్న ప్రసాద వితరణలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారు దేదీప్యమానంగా వెలుగు తున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం పితృదేవతలకు సద్గతి ప్రాప్తి కొరకు ధ్వజస్తంభం పై ఆకాశదీపం వెలిగించారని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురలీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## బచ్చలకూర సురేష్ కు సాహిత్య రత్న అవార్డు



**కోదాడ అక్టోబర్ 29(మన వార్త ప్రతినిధి)**హైదరాబాద్ లోని చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో బుధవారం జరిగినటువంటి చిక్క రామదాసు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా కోదాడ పట్టణ పరిధిలో శ్రీరంగపురం గ్రామానికి చెందిన బచ్చలకూర సురేష్ (మునగాల మండలం ఆకుపాముల మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల లెక్చరర్ )కి ...సాహితీ రత్న అవార్డు -2025, అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దైవజ్ఞ శర్మ (దేవి సరస్వతి ఉపాసకులు,) శ్రీ శ్రీనివాస రెడ్డి (హైకోర్టు లాయర్,) తదితర ప్రముఖులు పాల్గొనడం జరిగింది. ఈ అవార్డు అందుకున్న అవార్డు గ్రహీత సురేష్ మాట్లాడుతూ.. అవార్డు ఇచ్చిన రామదాసు మెమోరియల్ ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పట్టణములో వరుస దొంగతనాలు...



**జమ్మికుంట, అక్టోబర్ 29( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట పట్టణంలో రెండు దుకాణాలలో దొంగతనాలు జరిగాయి. సెల్ ఫోన్ దుకాణం, జ్యూల్లారి దుకాణాలలో మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. దుకాణాలలోని విలువైన వస్తువులు,నగదు దొంగిలించినట్లు బాధితులు వాపోతున్నారు.వరుస దొంగతనాలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.బంగారం దుకాణాలలో 5 గ్రాముల బంగారం ఎత్తుకెళ్ళినట్లు యజమాని కుమారుడు సురోజు విక్రమ్ ఫిర్యాదు చేసినట్లు,అలాగే మొబైల్ షాపు యజమాని వేముల రాజశేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రామకృష్ణ తెలిపారు.

## మొంథా తుఫాన్ కారణంగా జర్నలిస్టులు జాగ్రత్తగా ఉండాలి...

**–మన వార్త యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు...**



**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 29 / యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి.** యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త తెలుగు దినపత్రిక జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు మాట్లాడుతూ తుఫాన్ వర్షం కారణంగా ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు జాగ్రత్తగా ఉండాలని కోరారు . వృత్తిపరంగా వార్త సేకరణలో భాగంగా బైక్ లపై , కార్లలలో ప్రయాణం చేసేటప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే మన కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని అన్నారు. జర్నలిస్టులు తుఫాన్ తగ్గుముఖం పట్టేంతవరకు అప్రమత్తంగా ఉండి ప్రజలకు ప్రభుత్వానికి అన్ని విధాల సహకరించి వార్తలు అందించే విధంగా చూడడాలని కోరారు. విధి నిర్వహణలో ఏమైనా ఇబ్బందులకు గురవుతే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రైతన్నలకు పంట నష్టం కాకుండా కాపాడినకల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి అక్టోబర్ 29 మన వార్త ప్రతినిధి** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో ఎర్రకుంట చెరువు కట్ట తెగిపోయి నిరు బయటకు రావడం వల్ల కట్ట కిందవున్నపంటపొలాలునిటమునిగిపోయి రైతులకు అపార నష్టం కలిగిస్తుందని స్థానిక నాయకుల ద్వారా కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి కి సమాచారం అందించారు.తక్షణమే స్పందించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వెంటనే కల్వకుర్తి ఆర్డీవో.ఎమ్మార్వో. ఇరిగేషన్.అధికారులకు ,పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇవ్వడంతో అధికారులు స్పందించి తెగిపోయిన కట్టను జెసిబి సహాయంతో మరమత్తులు చేయడం జరిగింది.రైతులు మాట్లాడుతూ ఎర్రకుంట చెరువు కట్ట తెగిపోయి తమ పంట పొలాలు నీట మునిగి పంట నష్టం అవుతుండేనని ఈ విషయంపై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అధికారులకు ఆదేశాలు ఇవ్వడం వెంటనే జెసిబి లతో ఎర్ర కుంట చెరువు కట్ట పని చేయించడం ఎంతో గొప్ప విషయమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి నాయకులకు ధన్యవాదాలు తెలుపడం జరిగింది

## జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషి...

**జమ్మికుంట, అక్టోబర్ 29( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పనిచేస్తున్నారని, ఆ దిశగా రూ.1 కోటి 50 లక్షల సి ఎస్ ఆర్ నిధులతో 15 రకాల విలువైన వైద్య పరికరాలు సామాగ్రిని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అందించారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి



కృష్ణారెడ్డి తెలిపారు. జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సిఎస్ఆర్ నిధులతో వైద్య పరికరాలను అందజేసిన నేపథ్యంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి బుధవారం జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, జిల్లా ఓబీసీ మోర్చ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ మరియు స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి ఆస్పత్రిని సందర్శించారు.పరికరాల పనితీరును పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఆస్పత్రి స్థితిగతులను గంగాడి కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తుందన్నారు. జమ్మికుంట ప్రాంతంలో పేద , మధ్యతరగతి ప్రజల ఆరోగ్య సమస్యలకు చుట్టుప్రక్కల ప్రజలకు పెద్ద దిక్కుగా ఉన్న జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుందన్నారు. ఆసుపత్రిలో వివిధ విభాగాల కు అవసరమైన వైద్యుల కొరత ఇక్కడ తీవ్రంగా ఉందన్నారు. సరైన మందులు, ఆరోగ్య పరీక్షలు కూడా లభించలేని స్థితిలో జమ్మికుంట ప్రభుత్వాసుపత్రి ఉ ందన్నారు. ఇక్కడి ఆసుపత్రిలో అవసరమైన వైద్య సేవలు లభించకపోవడంతో జమ్మికుంట ప్రాంత ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇక్కడి ప్రాంత ఆస్పత్రి సమస్యలను తెలుసుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ జమ్మికుంట ఆసుపత్రి కి అవసరమైన వైద్య పరికరాల కొరతను తీర్చాలనే ఉద్దేశంతో, పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్య అవసరాల కోసం వినియోగించే విలువైన 15 రకాల వైద్య పరికరాలను అందించారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల సమస్యల పట్ల అలసత్వం ప్రదర్శిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా తమ పద్ధతి మార్చుకోవాలని , ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధానంగా జమ్మికుంట ప్రభుత్వాసుపత్రిలో వివిధ విభాగాల్లో పని చేసే వైద్యుల కొరత తీవ్రంగా ఉందని , వెంటనే ఆ సమస్యను పరిష్కరించడానికి , ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు రమణా రెడ్డి, బచ్చు శివకుమార్, కైలాసకోటి గణేష్, రాజేష్ ఠాకుర్, తిరుపతి రెడ్డి, బల్సుకూరి రాజేష్, రాచపల్లి ప్రశాంత్, రామ రెడ్డి, కేస స్వరూప, ముకుందా సుధాకర్, అప్పాల రవిందర్, ఆకుల తిరుపతి, యాంసాని సమ్మయ్య, చందా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా భద్రాచలంలో మెగా రక్తదాన శిబిరం



**భద్రాచలం, అక్టోబర్ 29. ( మన వార్త ప్రతినిధి).**పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాచలం పోలీస్ విభాగం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తోంది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో అక్టోబర్ 31, శుక్రవారం భద్రాచలం పట్టణంలోని అన్నపూర్ణ ఫంక్షన్ హాల్‌లో ఈ రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు పట్టణ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ యం. నాగరాజు తెలిపారు. రక్తదానం అనేది ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి పునర్జన్మను ప్రసాదించే మహత్తరమైన సేవ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువత, విద్యార్థులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పాడైపోయిన పాల పదార్థాలతో ప్రజారోగ్యానికి ముప్పు!

**–కరీంనగర్ డైరీపై వినియోగదారుల ఆగ్రహం...**

**వేములవాడ అక్టోబర్ 29 ( మన వార్త ప్రతినిధి)**వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలో ఉన్న కరీంనగర్ డైరీ సంస్థలో పాడైపోయి బూజు పట్టిన దూద్ పేడ ను విక్రయిస్తున్న ఘటన కలకలం రేపుతోంది. సిరిసిల్ల జిల్లా కేంద్రం నుంచి వేములవాడకు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న ఈ డైరీ విక్రయశాఖలో తాను కొనుగోలు చేసిన దూద్ పేడ బూజు పట్టి పాడైపోయిందని వినియోగదారుడు సంటి రాజేందర్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై వివరణ కోరగా, అక్కడి సిబ్బంది సరైన సమాధానం ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. ప్రజారోగ్యాన్ని తాకట్టు పెట్టి, ఆహార భద్రతా చట్టాలను తుంగలో తొక్కుతున్న కరీంనగర్ డైరీ సంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులు వెంటనే స్పందించాలి అని వినియోగదారులు డిమాండ్ చేశారు. బూజు పట్టిన పాల పదార్థాలను ప్రజలకు అమ్మడం అంటే, ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడినట్టే అంటూ బాధిత వినియోగదారులు జింక శ్రీధర్, సోయాబ్ తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**–ప్రభత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి** తుఫాన్ నేపథ్యంల జిల్లాలో 2 రోజుల పాటు భారీ నుంచి కురిసే అవకాశం ఉందని , జిల్లా ఆలేరు నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉ ండాలని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య బుధవారం రోజు ఒక ప్రకటనలో కోరారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళా ఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో అక్టోబర్ 29 , 30 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. మత్స్యకారులు ఎవరు కూడా చేపలు పట్టడానికి వెళ్ళవద్దని సూచించారు. కల్వర్టులు దాటువద్దని , నీటి వనరుల సమీపంలో ప్రయాణాలు చేయవద్దని , అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అత్యవసమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దని అన్నారు. తుఫాన్ కారణంగా భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని గ్రామాల రైతులు ధాన్యం తవడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని , ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చి తూకం వేసిన వాటిని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ఐకేపీ కేంద్రంలో ఆరబోసేందుకు ఉన్న ధాన్యాన్ని కుప్పలుగా చేసి టార్పాలిన్ కవర్లతో కప్పి ఉంచి వర్షానికి తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాబోయే రెండు రోజులు వర్షాలు తగ్గే వరకు రైతులు హార్వెస్టర్లతో కోతలు నిలిపి వేయాలని అన్నారు. రైతులు తగు ముందు జాగ్రత్త చర్యలు పాటించి పంట నష్టం కాకుండా అధికారులకు సహకరించాలని కోరారు.

## గోపాష్టమి వేడుకలు...



**జమ్మికుంట, అక్టోబర్ 29( మన వార్త ప్రతినిధి):**గోపాష్టమి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ గో రక్షక్ వారి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి దేవాలయం గోశాల లోని ఆవులకు పూజాలు చేశారు. గోమాతలకు పూజ చేసి ఆవులను పూలదండలతో అలంకరించి గోవులకు దాన పెట్టే పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు గుండా వరప్రసాద్, కార్యదర్శి కూన మల్లేష్, గోరక్ష ప్రముఖ దేవులపల్లి నవీన్,తిరుణగిరి జయకర్,సిరిమల్ల జయేందర్, ప్రతాప్ రెడ్డి, మురికి పూర్ణిమ,మామిడాల మనోహర్, ఇమ్మడి భాస్కర్, ఒగ్గు రమేష్. ఎదులాపురం అశోక్, రావుల శ్రీనివాస్, శ్రీనివాస్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు. గోమాతలకు పూజ చేసి ఆవులకు పూలదండలతో అలంకరించి గోవులకు దాన పెట్టే.

## రాశి ఖన్నా 'తెలుసు కదా' విడుదల తేదీ ఖరారు!




హైదరాబాద్ – అక్టోబర్ 28: నటి రాశి ఖన్నా కీలక పాత్ర పోషిస్తున్న చిత్రం "తెలుసు కదా" విడుదల తేదీని చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రంలో రాశి ఖన్నా పాత్ర అత్యంత ఆసక్తికరంగా ఉండబోతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ప్రేక్షకులలో మంచి అంచనాలు నెలకొన్న ఈ సినిమా, ఆమె కెరీర్‌లో మరోముఖ్యమైన చిత్రంగా నిలిచే అవకాశం ఉంది. తాజా ప్రకటన ప్రకారం, రాశి ఖన్నా నటిస్తున్న ఈ సినిమాను వచ్చే అక్టోబర్ 17న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ తేదీకి అనుగుణంగా ప్రమోషన్ కార్యక్రమాలు, ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లను నిర్వహించేందుకు చిత్ర యూనిట్ ప్రణాళికలు రచిస్తోంది. ఈ సందర్భంగా రాశి ఖన్నా తన పాత్ర గురించి మరిన్ని విశేషాలను పంచుకునే అవకాశం ఉంది. రాశి ఖన్నా ఈ చిత్రంలో ఒక విభిన్నమైన పాత్రలో కనిపించబోతున్నారని, ఆమె ప్రదర్శన సినిమాకు హైలైట్‌గా నిలవనుందని ఇండస్ట్రీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ మధ్యకాలంలో ఆమె ఎంచుకుంటున్న కథాంశాలు, పాత్రల వైవిధ్యం కారణంగా 'తెలుసు కదా' చిత్రంపై ఆమె అభిమానులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఆస్ట్రేలియా పిచ్‌లలో సూర్యకుమార్ యాదవ్‌కు కొత్త అవకాశాలు



అక్టోబర్ 296, 2025 : మెల్‌బోర్న్ : భారత టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఈ సిరీస్‌లో కీలకమైన దశను ఎదుర్కొంటున్నాడు. ఆస్ట్రేలియాలో జరుగుతున్న టీ20 సిరీస్‌లోని పిచ్‌లు ఆయనకు తన ఫామ్ తిరిగి పొందే ఉత్తమ అవకాశం కలిగిస్తాయని మాజీ భారత క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ అభిప్రాయపడ్డారు. ఇర్ఫాన్ మాట్లాడుతూ, "సూర్యకుమార్ బౌన్సీ పిచ్‌లపై బలంగా ఆడగలడు. షార్ట్ బంతులను ఎదుర్కోవడంలో అతనికి సాంకేతికంగా మంచి నైపుణ్యం ఉంది. ఈ సిరీస్‌లో అతను పెద్ద ఇన్నింగ్స్ ఆడే అవకాశం ఉంది" అని పేర్కొన్నారు.గత కొంతకాలంగా సూర్యకుమార్ ఆటతీరు అస్థిరంగా ఉందన్న విమర్శలు వస్తున్నాయి. వరుసగా మూడు సిరీస్‌లలో పెద్ద స్కోర్లు సాధించలేకపోయిన ఆయనపై ఒత్తిడి పెరిగింది. అయితే ఆస్ట్రేలియా పిచ్‌ల స్వభావం ఆయనకు దూకుడు ఆటతీరును ప్రదర్శించే అవకాశం ఇవ్వొచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. భారత జట్టు కూడా ఈ సిరీస్‌లో కొత్త కాంబినేషన్‌లను పరీక్షించనుండటంతో, సూర్యకుమార్ బ్యాటింగ్ స్థానంలో మార్పులు ఉండొచ్చని సమాచారం. అభిమానులు ఆయన ఈ సిరీస్‌లో తిరిగి తన పాత మాంత్రిక ఫామ్ చూపిస్తాడని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## తెలంగాణ కబడ్డీ జట్టు జాతీయ కప్ ఫైనల్‌లోకి దూసుకెళ్లిందిలి



అక్టోబర్ 29, 2025 : పుణే : పుణేలో జరుగుతున్న జాతీయ కబడ్డీ కప్‌లో తెలంగాణ జట్టు అద్భుత ప్రదర్శనతో ఫైనల్ బరిలోకి ప్రవేశించింది. సెమీఫైనల్‌లో తమిళనాడును 42%–%33 తేడాతో ఓడించి ఈ ఘనత సాధించింది. మ్యాచ్ ఆరంభం నుంచే తెలంగాణ ఆటగాళ్లు దూకుడు ప్రదర్శన కనబరిచారు. కెప్టెన్ ప్రణయ్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో జట్టుకు ఆధిక్యం తీసుకొచ్చాడు. రైడర్ రమేష్, డిఫెండర్ వినోద్ కీలక సమయాల్లో ప్రత్యర్థులను ఔట్ చేస్తూ జట్టు విజయానికి దోహదం చేశారు. చివరి నిమిషాల్లో తమిళనాడు తిరిగి పోరాడినా, తెలంగాణ రక్షణ ఘనంగా నిలిచింది. ఫైనల్‌లో తెలంగాణ జట్టు మహారాష్ట్రను ఎదుర్కోనుంది. కబడ్డీ అసోసియేషన్ అధికారి మాట్లాడుతూ, "ఇది తెలంగాణ జట్టుకు గర్వకారణమైన విజయం. ఈ సీజన్‌లో వారు క్రమశిక్షణతో ఆడి కొత్త రికార్డు సృష్టించారు" అని తెలిపారు. రేపు ఫైనల్ పోరు జరగనుండగా, రాష్ట్ర వ్యాప్తంగా అభిమానులు జట్టుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## 'ఫౌజీ', 'స్పిరిట్'తో బిజీగా ప్రభాస్...




**– 'సలార్ 2', 'కల్కి 2' పై సందిగ్ధత!**

**హైదరాబాద్ – అక్టోబర్ 28:** పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం రెండు భారీ బడ్జెట్ చిత్రాల షూటింగ్‌లతో అత్యంత బిజీగా గడుపుతున్నారు. ఈ రెండు సినిమాలు "ఫౌజీ" మరియు "స్పిరిట్". ఈ సినిమాలు ప్రభాస్ ఇమేజ్‌కు, ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్టుగా అత్యంత భారీ ఎత్తున తెరకెక్కుతున్నాయి. 'ఫౌజీ' ఒక యాక్షన్ ఎంటర్‌టైనర్ కాగా, 'స్పిరిట్' ఒక థ్రిల్లర్ జానర్‌లో ఉండవచ్చని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ రెండు చిత్రాల షూటింగ్‌ను వీలైనంత త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభాస్ నిరంతరం శ్రమిస్తున్నారు. ఆయన కాల్షీట్‌లు, ప్రొడక్షన్ ఖర్చులు భారీగా ఉండటం వలన, షెడ్యూల్స్ విషయంలో చిత్ర యూనిట్ అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తోంది.తాజా సమాచారం ప్రకారం, ఈ రెండు ప్రతిష్టాత్మక చిత్రాల షూటింగ్ షెడ్యూల్స్ 2026 సంవత్సరం వరకు నిరాటంకంగా కొనసాగే అవకాశం ఉందని సినీ వర్గాలు వెల్లడించాయి. ప్రభాస్ వంటి అగ్ర నటుడు వరుసగా రెండు పెద్ద ప్రాజెక్టులలో ఇంత దీర్ఘకాలం పాటు నిమగ్నమవడం పరిశ్రమ దృష్టిని ఆకర్షించింది. దాదాపు ఒక సంవత్సరం పాటు ఆయన డేట్స్ ఈ రెండు సినిమాల కోసమే కేటాయించడం జరిగింది. 2026 వరకు ఈ చిత్రాలు చిత్రీకరణలో ఉండటం వల్ల, అభిమానులు వాటి విడుదల కోసం మరికొంత కాలం వేచి ఉండాల్సి రావచ్చు. ఏది ఏమైనా, ఈ రెండు సినిమాలతో ప్రభాస్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని విశ్లేషకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే, ప్రభాస్ బ్లాక్‌బస్టర్ చిత్రాల సీక్వెల్స్‌పై మాత్రం ప్రస్తుతం సందిగ్ధత కొనసాగుతోంది. ప్రభాస్ కెరీర్‌లోనే అత్యంత భారీ విజయాలుగా నిలిచిన సినిమాల సీక్వెల్స్‌లో "సలార్ 2" మరియు "కల్కి 2" ముఖ్యమైనవి. ఈ రెండు సీక్వెల్స్‌కు సంబంధించిన పనులను ఎప్పుడు మొదలు పెడతారనే దానిపై ఇప్పటివరకు నిర్మాణ సంస్థల నుండి ఎలాంటి స్పష్టమైన ప్రకటన రాలేదు. ప్రస్తుతం ఉన్న కమిట్‌మెంట్‌లు పూర్తయిన తర్వాతే ఈ సీక్వెల్స్ సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉందని తెలుస్తోంది. అభిమానులు ఈ సీక్వెల్స్‌పై ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నేపథ్యంలో, దీనిపై త్వరగా స్పష్టత వస్తే బాగుంటుందని సినీ ప్రేమికులు అభిప్రాయపడుతున్నారు.మొత్తం మీద, ప్రభాస్ కెరీర్ షెడ్యూల్ పూర్తిగా బిజీగా ఉంది. ఒకవైపు జాతీయ స్థాయి ప్రాజెక్టులు 'ఫౌజీ', 'స్పిరిట్'తో నిమగ్నమై ఉన్నప్పటికీ, మరోవైపు 'సలార్ 2', 'కల్కి 2' వంటి సీక్వెల్స్ కోసం అభిమానులను ఎదురుచూసేలా చేస్తున్నారు. ఈ భారీ ప్రాజెక్టులు మరియు సీక్వెల్స్‌పై ప్రభాస్ తీసుకునే తదుపరి నిర్ణయాలు ఆయన కెరీర్‌ను, భారతీయ సినిమా మార్కెట్‌ను ఏ విధంగా ప్రభావితం చేస్తాయనేది ప్రస్తుతం టాలీవుడ్‌లో ఆసక్తికర చర్చనీయాంశంగా మారింది.

## మహిళల ప్రపంచకప్ సెమీఫైనల్‌లో సఫారికా ...







**– ఇంగ్లాండ్ మధ్య తలపడి పోరు**

**అక్టోబర్ 29, 2025 : కేప్‌టౌన్ :** మహిళల ప్రపంచకప్ క్రికెట్ టోర్నీలో ఈరోజు జరగబోయే తొలి సెమీఫైనల్ పోరు సఫారికా, ఇంగ్లాండ్ జట్ల మధ్య అత్యంత ఆసక్తికరంగా మారింది. గత మ్యాచ్‌లలో ఇంగ్లాండ్ చేత సఫారికా 69 పరుగుల తేడాతో పరాజయం పొందింది. ఆ ఓటమి మచ్చను తుడిచేయాలని సఫారికా జట్టు నిశ్చయించుకుంది. ఈ సీజన్‌లో సఫారికా జట్టు మంచి ఆటతీరు ప్రదర్శించింది. బౌలింగ్ విభాగంలో ఖయా మినీ, లారా వోల్వార్ట్‌ల ప్రదర్శన జట్టుకు బలం చేకూర్చింది. మరోవైపు ఇంగ్లాండ్ జట్టు కూడా చక్కటి ఫామ్‌లో ఉంది. టాప్ ఆర్డర్‌లో నైట్, సివర్–బ్రంట్ వంటి ఆటగాళ్లు స్థిరమైన ఆటతీరుతో జట్టుకు శక్తినిస్తున్నారు. మ్యాచ్ జరగబోయే వేదిక కేప్‌టౌన్ మైదానం కావడంతో, స్థానిక అభిమానులు తమ జట్టుకు మద్దతుగా పెద్ద సంఖ్యలో చేరుతున్నారు. వాతావరణం ఆడటానికి అనుకూలంగా ఉండడంతో ఉత్కంఠ భరితమైన పోటీ జరిగే అవకాశం ఉంది. సఫారికా జట్టు ఆటగాళ్లు ఈసారి తమ పిచ్ పరిజ్ఞానం, స్థానిక పరిస్థితులను ఉపయోగించుకొని ప్రతీకారం తీర్చుకోవాలని ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఇంగ్లాండ్ జట్టు తన గత విజయ శకలాన్ని కొనసాగించాలని చూస్తోంది. ఈ పోరులో విజయం సాధించిన జట్టు ఫైనల్‌కు ప్రవేశిస్తుంది. ఈ సెమీఫైనల్ ద్వారా మహిళల క్రికెట్ అభిమానులు మరొక అద్భుతమైన పోరును వీక్షించబోతున్నారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

## పాడైపోయిన పాల పదార్థాలతో ప్రజారోగ్యానికి ముప్పు!




**-కరీంనగర్ డైరీపై వినియోగదారుల ఆగ్రహం...**

**వేములవాడ అక్టోబర్ 29 ( మన వార్త (ప్రతినిధి)**వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలో ఉన్న కరీంనగర్ డైరీ సంస్థలో పాడైపోయి బూజు పట్టిన దూద్ పేడ ను విక్రయిస్తున్న ఘటన కలకలం రేపుతోంది. సిరిసిల్ల జిల్లా కేంద్రం నుంచి వేములవాడకు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న ఈ డైరీ విక్రయశాఖలో తాను కొనుగోలు చేసిన దూద్ పేడ బూజు పట్టి పాడైపోయిందని వినియోగదారుడు సంటి రాజేందర్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై వివరణ కోరగా, అక్కడి సిబ్బంది సరైన సమాధానం ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. ప్రజారోగ్యాన్ని తాకట్టు పెట్టి, ఆహార భద్రతా చట్టాలను తుంగలో తొక్కుతున్న కరీంనగర్ డైరీ సంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులు వెంటనే స్పందించాలి అని వినియోగదారులు డిమాండ్ చేశారు. బూజు పట్టిన పాల పదార్థాలను ప్రజలకు అమ్మడం అంటే, ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడినట్టే అంటూ బాధిత వినియోగదారులు జింక శ్రీధర్, సోయాబ్ తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-వరి కోతలు మొదలు పెట్టని రైతులు మూడు రోజులు వాయిదా వేసుకోవాలి...**

**-కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా చూసుకోవాలి...**

**-ప్రాజెక్టులు, పరిసర ప్రాంతాల్లో అధికారులు ఇబ్బందులు కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలి...**

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 29 (మన వార్త ప్రతినిధి)** తుఫాన్ నేపథ్యంల జిల్లాలో 2 రోజుల పాటు భారీ నుంచి కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కోరారు.వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని రెవెన్యూ, వ్యవసాయ శాఖ, ఈఈ పీఆర్, ఆర్ అండ్ బీ, నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్, ఎంపీడీవోలు, ఇతర శాఖల అధికారులతో బుధవారం సాయంత్రం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఎగువ మానేరు, మధ్య మానేరు, మూల వాగు మానేరు వాగు తదితర పరిసర ప్రాంతాల్లోకి రైతులు, ప్రజలు వెళ్లకుండా నీటిపారుదల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు బారికేడ్లు ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు నీటిమట్టాన్ని అంచనా వేస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు తమ పరిధిలోని కాజ్వేలు, కల్వర్టల వద్ద నీటి ప్రవాహం ఎక్కువగా ఉంటే తమ సిబ్బందితో వెంటనే బారికేడ్లు ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. బ్రిడ్జిలు, రహదారులు ఏమైనా దెబ్బతింటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, కావాల్సిన మరమ్మతులు చేయాలని సూచించారు.రైతులు కొనుగోలు కేంద్రాల్లో పోసిన దాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల బాధ్యులు ఆయా శాఖల అధికారులు తార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఇబ్బందులు కలవకుండా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇంకా వరి కోతలు మొదలు పెట్టిన రైతులు మరో మూడు రోజులు వాయిదా వేసుకోవాలని కోరారు. ప్రాణ, ఆస్తి, పశువుల నష్టం వాటిల్లకుండా చూడాలని, ఏమైనా నష్టం జరిగితే జిల్లా అధికారులు దృష్టికీ తీసుకురావాలని సూచించారు వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు పొంచి ఉంటాయని ఎంపీడీవోలు, ఎంపీలు పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ కమిషనర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పారిశుద్ధ్య సమస్య రాకుండా ఏర్పాట్లు చేయాలని, నీరు నిలవకుండా నిల్వ ఉండకుండా చూడాలని, ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా మత్స్యకారులు ఎవరూ చేపలు పట్టడానికి వెళ్ళవద్దని సూచించారు. కల్వర్టులు దాటువద్దని, నీటి వనరుల సమీపంలో ప్రయాణాలు చేయవద్దని, అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అత్యవసమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దని ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు.కంట్రోల్ రూం అందుబాటులో..కంట్రోల్ రూం అందుబాటులో ఉంటుంది. వర్షం, వరద ప్రభావిత ప్రజలు టోల్ ఫ్రీ నంబర్ 93986 84240 ఉందని. వర్షం, వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి కార్యక్రమం విజయవంతం చేద్దాం

**వేములవాడ అక్టోబర్ 29 ( మన వార్త ప్రతినిధి)**



వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ కేంద్ర హెూం శాఖ మంత్రిగా సేవలు అందించి ఉక్కుమనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 1875లో జన్మించడం జరిగింది. వారి 150వ జయంతి వేడుకలు రాష్ట్ర మరియు జిల్లా బిజెపి వారి ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 31/ 10 /2025 శుక్రవారం రోజున జరిగే కార్యక్రమంలో వేములవాడ పట్టణం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లాల్సిన అవసరం ఉంది కాబట్టి అందరూ కూడా వారి జయంతి కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్నం నరసయ్య మెరుగు లక్ష్మణ్ జవ్వాజి రాజశేఖర్ సంపత్ బాలరాజు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణ వాహనదారులకు బిగ్ అలర్ట్..ఇకపై సీసీ కెమెరాల ఆటోమేటిక్ క్లిక్..

**-వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ కెమెరాను వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డితో కలసి ప్రారంభించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే, ఐపీఎస్...**

**వేములవాడ అక్టోబర్ 29 ( మన వార్త ప్రతినిధి)**జిల్లా ఎస్పీ ఎస్పీమాట్లాడుతూ.....వేములవాడ పట్టణ పరిధిలోని కోరుట్ల బస్టాండ్, సాయిరక్ష చౌరస్తా, ఒల్డ్ బిడ్జి, తిప్పపూర్ బస్టాండ్ కరీంనగర్ నుండి వచ్చే దారి, సిరిసిల్ల నుండి వచ్చే దారిలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ANPR) సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని,ఈకెమెరాల ద్వారా పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనాల,ర్యాష్ డ్రైవింగ్,త్రిబుల్ డ్రైవింగ్,మైనర్ డ్రైవింగ్,సెల్ ఫోన్ డ్రైవింగ్,నంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాల నంబర్ ప్లేట్స్ ఆటోమేటిక్‌గా స్కాన్ చేసి సంబంధిత వాహనాల యజమానులకు ఈ-చాలాన్ జారీ చేయబడుతాయన్నారు.ఈఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలను నియంత్రించడం,చోరీ వాహనాలను గుర్తించడం,అనుమానిత వాహనాలు గుర్తించడం,నేర పరిశోధనలో వేగం పెరగడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని చెప్పారు.పట్టణ ప్రజలు,వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం,స్పీడ్ పరిమితులలో డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవ్ చేయరాదు వంటి నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.ఆటోమేటిక్ సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన వేములవాడ పట్టణానికి చెందిన IMA వారిని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వేములవాడ పట్టణానికి చెందిన ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు పట్టణ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈకార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, రూరల్ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు రామ్మోహన్,రూరల్ ఎస్.ఐ వెంకట్రాజం,ఎల్లగౌడ్, రాజు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం : ఏ ఏం సి ఛైర్మన్ నరేందర్ రెడ్డి



**-ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ నాయకులు...**

**గజ్వేల్ అక్టోబర్ 29 మన వార్త ప్రతినిధి** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం ఖాయం అని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు బుదవారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్,కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం ఖాయం అని ప్రతి ఒక్క ఓటరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తామని హామీ ఇస్తున్నారని, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆదేశానుసారం జూబ్లిహిల్స్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగిందని,నవీన్ యాదవ్ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ, నిరంతరం ప్రజలకు సేవ చేస్తున్న నవీన్ యాదవ్ గెలుపు తథ్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిట్కుల శివారెడ్డి, భాస్కర్ రెడ్డి, శశివర్ధన్ రెడ్డి,అరుణ్ తదితరులు పాల్గొన్నారు

## సస్తా బజార్ మార్కెట్ పేరిట అమాయకులను బురిడీ కొట్టించిన కేటుగాళ్లు

**చిన్నశంకరంపేట, అక్టోబరు 29 (మన వార్త ప్రతినిధి)** సస్తా బజార్ మార్కెట్ పేరిట ఫేక్ ఐడి తో వాట్సాప్ క్రియేట్ చేసి అమాయక మహిళలను బురిడీ కొట్టించిన ఘటన చిన్న శంకరంపేటలో చోటు చేసుకుంది. నిత్యం ఏదో ఒకచోట కేటుగాళ్ల వలలో చిక్కి అమాయకులు మోసపోతున్న ఘటనలు చూస్తూనే ఉన్నారు. అయినప్పటికిని అమాయక ప్రజలు మోసగాళ్ల చేతిలో చిక్కి జేబులను గుల్ల చేసుకుంటున్నారు. పలువురు మహిళలు ఇంస్టాగ్రామ్ లో ప్రమోషన్ చూసి సస్తా బజార్ మార్కెట్ లో డిజైన్ దుస్తులను చూసి కొనుగోలు చేశారు. మోసగాళ్లు ఫేక్ వాట్సాప్ క్రియేట్ చేసి వాట్సాప్ లో జాయిన్ కావాలని సూచించడంతో వాట్సాప్ లో జేనయ్యారు. మోసగాళు మహిళలకు డబ్బులు చెల్లించి తీసుకోవాలని సూచించడంతో దుస్తులు తీసుకున్నారు. ఆఫర్ వచ్చిందని మరికొన్ని డబ్బులు కడితే అదనంగా దుస్తులతోపాటు, ఎదురు వస్తాయని నమ్మ పలికి మోసం చేశారు. దీంతో కేటుగాల ఫోన్ నెంబర్ కు కాల్ చేస్తే కలవడం లేదు. బాధితుల ఫోన్ నెంబర్లను బ్లాక్ చేశారు. దీంతో మోసపోయామని గమనించిన మహిళలు .

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి...



**-భువనగిరి మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి** బంగాళాఖాతంలో మొంథా తుఫాన్ నేపథ్యంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపట్ల నియోజక వర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి కోరారు. శిధిలా వ్యవస్థ ఇళ్లల్లో ఉన్నవారు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని సూచించారు.వాగులు , చెరువులు , లోతట్టు ప్రాంతాలు , కల్వర్టులు వంటి ప్రాంతాలకు ప్రజలు వెళ్ళకూడదని సూచించారు. అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి ప్రజలు బయటికి రాకూడదని , ప్రయాణాలు ఏమైనా ఉంటే వాయిదా వేసుకోవాలని కోరారు.ముఖ్యంగా రైతులు పొలాలలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలి. విద్యుత్ స్తంభాలను గాని , వైర్లను కానీ తడిచిన చేతులతో తాకకకూడదు. నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లారాదని భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి కోరారు.

## ఆహ్వాన పత్రిక అందజేసిన తిరుపతి రెడ్డీ



**గజ్వేల్ అక్టోబర్ 29 మన వార్త ప్రతినిధి** దండుపల్లి గ్రామంలో శ్రీ పోచమ్మ శ్రీ ముత్యాలమ్మ దేవతమూర్తుల ప్రతిష్ట కార్యక్రమానికి హాజరు కావాలని గౌరవనీయులు మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు నీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ నీ ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్గల్ మండల అధ్యక్షులు బొల్లిపల్లి తిరుపతి రెడ్డి మండల సీనియర్ నాయకులు శంకర్ గౌడ్ మండల ఉపాధ్యక్షులు యాదగిరి నాయకులు జగన్ సంజీవులు మరియు దండుపల్లి గ్రామస్థులు పాల్గొనటం జరిగింది

## భువనగిరిలో ప్లాస్టిక్ నియంత్రణ నిబంధనలకు నీళ్లు...

**-యథేచ్ఛగా ప్లాస్టిక్ విక్రయాలు...**

**-పాలకులు ప్లాస్టిక్ అమ్మకాల జోరు ఇక్కడ..నియంత్రణ చర్యలు మరి ఎక్కడో...**

**-పర్యావరణ పరిరక్షణ ఎక్కడ ఉండాలి..గాలిలోనా లేక మనీలో ఉందా..?**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 29 / మన వార్త జిల్లా ప్రతినిధి** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొట్టమొదటిది భువనగిరి మున్సిపాలిటీ. అలాంటి భువనగిరి పట్టన ప్రజల్ని కొందరు రాజకీయ పలుకుబడి వ్యాపారులు మరి కొందరు అధికార మార్వాడీల సహకారంతో భువనగిరి పట్టణంలో భారీ ఎత్తున నిషేధిత ప్లాస్టిక్ దిగుమతి భారీగా బిజినెస్ సాగుతుంది. కోట్ల రూపాయలు అక్రమ ప్లాస్టిక్ అమ్మకాలు బహిరంగంగా జరుగుతున్నాయి. చట్టాలు ఆచరణలో అమలు చేయడం లేదనీ ఇక్కడి ప్రజలలో చర్చ జరుగుతుంది. ప్రభుత్వాలు ఎన్ని మారినా ప్లాస్టిక్ నియంత్రణ పై ఎన్నిమార్పులు తేవాలని ఆలోచించిన వాటిని నియంత్రణను కట్టడి చేయడంలో విఫలమవు తున్నాయి. గ్రామీణ , మండల , జిల్లాల స్థాయిల నుండి మొదలు కుని రాష్ట్ర స్థాయి వరకు ప్లాస్టిక్ నియంత్రించ లేకపోతున్నారు. దీంతో ప్రజలు , జీవరాసులు అనేక రోగాల బారిన పడుతున్నప్పటికీ కట్టుదిట్టమైన చట్టాలు లేకపోవడం వల్ల ప్లాస్టిక్ నియంత్రణకు అధికారులు నీళ్లు వదిలేస్తున్నారు. ప్లాస్టిక్ కవర్లను నియంత్రించాలని అధికారులకు ఆదేశాలు ఉన్నప్పటికీ గ్రామీణ స్థాయిలో గ్రామ పంచాయతీలు , పట్టణ స్థాయిలో మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. ఇప్పటివరకు ఏ ఒక్క గ్రామ పంచాయతీ పరిధిలోగాని , మున్సిపల్ పరిధిలోగాని చర్యలు చేపట్టి ప్లాస్టిక్ ను విక్రయిస్తున్న దుకాణపు యజమానుల పై చర్యలు తీసుకున్న దాఖలాలు సరిగా లేకపోవడం గమనార్హం. ప్లాస్టిక్ వాడడం వల్ల ప్రజల ఆరోగ్యాల తోపాటు జంతువులు సైతం వీటి బారిన పడి ప్రాణాలు పోతున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. గ్రామాల్లో చిన్నకిరాణం షాప్ నుండి మొదలుకొని పెద్ద హెూల్సేల్ డీలర్ల వరకు అనేక షాపుల్లో నిషేదిత ప్లాస్టిక్ కవర్ల వినియోగాలు జరుగుతున్నప్పటికీ ఇక్కడి మున్సిపల్ అధికారులు మొక్కుబడి చర్యలు తీసుకుంటారని చర్చ జోరుగా జరుగుతుంది. జి ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని భువనగిరి పట్టణంలో ప్లాస్టిక్ నిషేధం అమలు జరిగేలా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.